రాజమహేంద్రవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 38.0 (మంగళవారం)
కనిష్ఠం : 27.0

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 11 జూన్ 2025 | 5





రాజమహేంద్రవరంలో సాక్షి ప్రతుల దహనం

అపర కాళికలై!

తూర్పున మహిళాగ్రహం





బొమ్మూరులో తెలుగు మహిళల నిరసన | కొవ్వూరులో భారీ ఎత్తున తెలుగు మహిళల నిరసన ర్యాలీ



రాజానగరంలో సాక్షి జిల్లా యూనిట్ ఎదుట ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన



రాజమహేంద్రవరంలో దేవీచౌక్ వద్ద సాక్షి ప్రతుల దహనం

మహిళలు అపర కాళికలైపోయారు.. అమరావతి రాజధాని.. మహిళలపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డెక్కారు.. వందలాదిగా స్వచ్ఛందంగా నిరసనకు దిగారు.. సాక్షి ప్రతులను దహనం చేశారు.. సాక్షి పత్రిక, న్యూస్ ఛానల్‌ను బ్యాన్ చేయాలని నినాదాలు చేశారు.. రాజానగరంలో ఉన్న సాక్షి తూర్పుగోదావరి జిల్లా యూనిట్ కార్యాలయాన్ని తెలుగు మహిళలు ముట్టడించారు.. గోడపై సాక్షి అనే రెండు అక్షరాలు చూసి సంయమనం కోల్పోయారు.. చేతులు తెగుతున్నా పీకిపడేశారు.. అనపర్తి, రాజానగరం ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ మద్దతుగా నిలిచారు. రాజమహేంద్రవరంలో అజాద్ చౌక్ నుంచి దేవీచౌక్ వరకూ భారీ ర్యాలీ చేసి సాక్షి ప్రతులను దహనం చేశారు.. రాజమండ్రి రూరల్ బొమ్మూరులోనూ ర్యాలీ సాగింది.. కొవ్వూరులో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.. నిడద వోలులోనూ ర్యాలీ సాగింది. మహిళలు సాక్షి డౌన్‌డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.





పాలన.. పండగ!

ఏడాది కూటమి ప్రభుత్వంలో ఎన్నెన్నో అద్భుతాలు

దందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వంసానికి గురైన జిల్లాను మళ్లీ నిలబెట్టాలని... అభివృద్ధిలో పరుగులు తీయించాలని.. సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 12వ తేదీకి ఏడాది అవుతోంది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన ఎలా సాగిందనే దానిపై ప్రత్యేక కథనం..

- (కాకినాడ/రాజమహేంద్రవరం,ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి.. ప్రజలు మెచ్చేటట్టు ఉండాలి.. భయపడేటట్టు కాదు..గత ప్రభుత్వంలో నోరెత్తితే ఏం జరుగుతుందో అనే భయం సాధారణ ప్రజానీకం నుంచి ఉద్యోగుల వరకూ ఉండేది.. నాటి ఐదేళ్ల నియంత పాలన సాగిందని ప్రజలు తమ ఓటు ద్వారా చెప్పకనే చెప్పారు.. గోదావరి జిల్లాలో ఫ్యాన్‌కు రెక్కలు లేకుండా చేసేశారు. కూటమికి పట్టం కట్టారు.. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఆశించినట్టుగానే ఉందనేది ఓటరు అభిప్రాయం.. ఎందుకంటే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ముందడగు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల రహదారుల నరకానికి స్వస్తి చెప్పింది..అవ్వా తాతలకు ఆర్థిక భరోసా నిస్తూ పింఛన్ల పెంపు..రీసర్వే చిక్కులపై ప్రత్యేక దృష్టి. మహిళామణులకు ఉచిత సిలిండర్లు.. రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం.. పేద లకు కడుపు నిండా భోజనం.. భవన నిర్మాణ దారు లకు ఉచిత ఇసుక.. మత్స్య కారులకు భరోసా.. విద్యార్థులకు కిట్లు.. ప్రసవా నంతరం బేబీ కిట్లు.. జీవనాడి పోలవరం ప్రాజెక్టు చకచక..ఇలా ఒకటేంటి ఒకపక్క అభివృద్ధి మరో పక్క సంక్షే మమే అజెండాగా సీఎం చంద్రబాబు ఏడాది పాలన సుపరిపాలన దిశగా అడుగులు వేసింది.

రేషన్ మాఫియాపై ఉక్కుపాదం..

వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా వందలకోట్ల రేషన్ బియ్యం మాఫియా నడి చింది.ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో నాటి కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేల కోట్లు గడించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్ అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించినట్టు సమాచా రం. కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో ఈ స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో రేషన్ మాఫియాపై ప్రభుత్వం సిట్‌ను నియమించింది. మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టు బడిన 13 కేసులపై విచారణకు ఆదేశించడంతో రేషన్ మాఫియా వణికిపోయింది.

పేదలకు పండగే...



సీఎం చంద్రబాబు గద్దెనె క్కిన తర్వాత పింఛన్‌ను రూ.4వేలు చేశారు. తొలి నెల జూలై మాత్రం పాత ఏరి యర్స్ రూ.3 వేలు కలిపి రూ.7 వేలు చొప్పున అందించారు. జిల్లాలో 2.35 లక్షల మంది పింఛన్ దారులు ఒకటో తేదీనే నెలకు రూ.102 కోట్లు అందుకుంటున్నారు. మరో పక్క గత వైసీపీ ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకున్నాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో మూడు, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కొక్కటి చొప్పున తెరుచు కున్నాయి. అనపర్తి నియోజక వర్గ కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు.

గ్యాస్ కాదని తేల్చేశారు!

మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్న హామీ మేరకు సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 13 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.తొలి విడత ఉచిత సిలిం డర్ కింద ఉమ్మడి జిల్లాలో 11.52 లక్షల మంది ఈ సదుపాయం వినియోగించుకోగా వీరికి రూ.95 కోట్లు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. రెండో ఉచిత సిలిండర్ ఇప్పటికే 6.70 లక్షల మంది తీసుకున్నారు.డబ్బులు జమవుతున్నాయి.

డీఎస్సీ నిర్వహణ..

నిరుద్యోగులకు ప్రభుత్వం వరం ప్రకటిం చింది.జగన్ ప్రభుత్వంలో నోటిఫికేషన్‌కు నోచుకోని డీఎస్సీని కూటమి అమలు చేసింది. గతేడాది ఏప్రిల్ 22న చంద్రబాబు జగ్గంపేట ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు డీఎస్సీపై తొలి సంతకం చేసే పెన్ను ఇదేనంటూ హెలీ ప్యాడ్ వద్ద ఓ యువతి ఇచ్చిన పెన్నును ప్రజ లకు చూపించారు.దానికి తగ్గట్టుగా ఉమ్మడి జి ల్లాలో 1,278 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫి కేషన్ వేసి పరీక్ష కూడా నిర్వహించారు.

- సుపరిపాలన దిశగా అడుగులు
- అద్దంలా మారిన రహదారులు
- పింఛన్ల పెంపు..1నే అందజేత
- ఉచిత సిలిండర్ల హామీ అమలు
- తెరుచుకున్న అన్న క్యాంటీన్లు
- గృహ నిర్మాణాలకు ఇసుక ఫ్రీ

నేడు నాణ్యమైన సరుకు..

వైసీపీ ఐదేళ్లలో మందుబాబులు నరకం చూ శా రు.అప్పట్లో మందు బాబులకు ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో నాసిరకం మద్యం అంటగట్టి అప్పటి ప్రభుత్వ పెద్దలు వేలకోట్లు సంపాదిం చారు.కూటమి ప్రభుత్వం రాగానే మద్యం మాఫి యాకు చెక్ పెట్టింది.ప్రైవేటు దుకాణాలకు అను మతిచ్చి నాణ్యమైన మద్యాన్ని తెచ్చింది.



గృహ'యోగమే'

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది.పేదల ఇళ్లస్థలాలకు అనువు కాని ప్రాంతాలను ఎంపిక చేసి ఇబ్బందులకు గురిచేసింది.కూటమి వచ్చాక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 32 వేల మంది పేదల దరఖాస్తు చేసుకున్నారు. పేదలు ఇల్లు కట్టుకుంటే ఉచితంగా ఇసుక అందిస్తున్నారు.

వచ్చిన వెంటనే.. దారి..చూపారు



వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు రహదా రులపై ప్రత్యక్ష నరకం చూశారు. ప్రతిపక్ష హో దాలో సమస్యలపై పోరాడిన కూటమి అధికారంలోకి రాగానే రహదారులపై గుం తలు పూడ్చడాన్ని ప్రాధాన్య ప్రాజెక్టుగా చేప ట్టింది. ఈ ఏడాది సంక్రాంతి నాటికి ఎక్కడా రహదారులపై గుంతలు ఉండకూదన్న సీఎం చంద్రబాబు ఆదే శాలతో జిల్లాలో సుమారు 400 కిలోమీటర్ల మేర గుంతలన్నీ పూడ్చారు. ఒకప్పుడు రాజానగరం- కాకినాడ ఏడీబీ రోడ్డు, వేమగిరి-సామర్లకోట రహదారులపై ప్రయా ణించాలంటే నరకం. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ చొరవతో ఈ రహదా రులన్నీ అద్దాలను తలపిస్తున్నాయి. కాకినాడ- రాజ మహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివృద్ధికి రూ.160 కోట్ల వరకు వ్యయం కానుంది.



తూరుపు నుంచే.. చంద్రూదయం!

ఎన్నికల ముందు ప్రధాన అడుగులన్నీ ఇక్కడి నుంచే

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

2024 జూన్ 12.. ఉదయం 11.27 గంటలు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి.. వైసీపీ అస్తవ్యస్తం, అంధకారం చేసిన రాష్ట్రంలో తన అనుభవంతో వెలుగులు నింపడానికి అధి కార పగ్గాలు చేపట్టిన ఘడియలు. రాష్ట్రంలో నవశకం..జనం కళ్లలో ఆనందం పునః ప్రారం భమైన రోజు.. చెడు తాత్కాలికంగా విర్ర వీగవచ్చు గానీ అంతిమంగా మంచిదే పైచేయి అని మరోసారి చరిత్రలో నిలిచిన సాక్ష్యం. ఐదేళ్ల నరకం నుంచి రాష్ట్రం బయటపడే దిశగా 'చం ద్రూదయాని'కి అంకురార్పణ మన 'తూర్పు'లోనే జరగడం ఉమ్మడి తూర్పు ప్రజ లకు గర్వకారణం. దుష్టపాలనను అంత మొం దించడానికి పడిన ప్రతి అడుగునకు రాజమ హేంద్రవరం వేదికైంది. రాష్ట్ర చరిత్రను తిరగరా సిన అదృష్టం గోదావరి తీరం కీర్తి సిగలో మరో కలికితురాయిగా చేరింది.పడి లేచిన 'చంద్రా'నికి.. తోడున్న 'పవనా'నికి ఊతమై నిలిచింది.

- మహానాడులోనే మినీ మేనిఫెస్టో
- 51 రోజులు జైలులోనే బాబు
- సెంట్రల్ జైలులో పొత్తు పొడుపు
- బాబుతో ములాఖత్.. పవన్ ప్రకటన
- భువనేశ్వరి సత్యమేవ జయతే
- రాజమండ్రిలోనే జేఏసీ తొలి భేటీ
- ఊతంగా నిలిచిన జిల్లావాసులు

ముహూర్తం..మహానాడు

రాష్ట్రంలోని అసురపాలన అంతం కావడానికి మహానాడు రోజునే ముహూర్తం రాట పడిం ది.రాజమహేంద్రవరంలో 2023 మే నెల 27, 28న జరిగిన మహానాడు విజయవంత మైంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఆరు ప్రధాన హామీలను ప్రజలతో చంద్రన్న పం చుకున్నారు. మహిళలపై వరాల జల్లు కురి పించారు.ఆనాటి నుంచీ వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది. అరచేతితో చంద్రూ దయాన్ని ఆపలేమనే నిజాన్ని మరిచి.. చివరికి చంద్రబాబును జైలుకు పంపించా రు. 'ప్రజలతో నేను.. నాతో ప్రజలు' అని గట్టిగా నమ్మే చంద్రబాబు జనం కోసం ఇబ్బ ందులను తట్టుకున్నారు. 2023 సెప్టెంబరు 14న చంద్రబాబును ములాఖత్‌లో కలిసి బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ 'టీడీపీ-జనసేన' కలిసి నడుస్తాయని ప్రకటించారు.

పొత్తు పొడిచిన తర్వాత..

2023 అక్టోబరు 24 మూడో శుభపరి ణామా నికి గోదావరి తీరం వేదికైంది. రాష్ట్ర ప్రజల భవిత మళ్లీ గాడిలో పడే దిశగా రాజ కీ యంగా అత్యంత కీలకమైన సభ జరిగింది. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమిటీ(జేఏసీ) సమావేశం ఇక్కడే నిర్వహిం చారు.ఆ సమావేశం సూపర్ సక్సెస్ అయ్యిం ది. న్యాయం కోరుతూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'సత్యమేవ జయతే' సభ నిర్వ హించారు.ఆ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు అండగా నిలిచారు. అప్పు డు కూడా వైసీపీ నాయకుల వెకిలి చేష్టలకు అడ్డు లేకుండా పోయింది.

నిరంతర శ్రామికుడి కోసం

ఒక్క చాన్స్ అని గద్దెనెక్కి సాగించిన నియంతపాలన అంతానికి జనం ఎదురు చూస్తున్న తరుణంలో చంద్రబాబును జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపింది. ఆ సమయంలో జగన్ పైశాచిక ఆనందం చిందులు వేసినా.. జనంలో మాత్రం ఆగ్రహం పెల్లుబి కింది. మహానాడు విజయం, టీడీపీతో పొత్తును పవన్ ప్రకటించడం, జేఏసీ భేటీ సక్సెస్.. ఇలా రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నిండడానికి మంచి శకునాలే కనిపించినా నిరం తర శ్రామికుడి రాక కోసం జనం ఎదురు చూశారు. జైలు నుంచి విడుదలై వచ్చే ఘడియ కోసం అభిమానులు రోజులు లెక్క పెట్టుకున్నారు. 53 రోజుల అక్రమ కారాగార వాసం నుంచి మళ్లీ జనాల్లోకి వచ్చిన చంద్ర బాబు విజయవాడ వెళ్లే వరకూ కూడా అడు గడుగునా జనం నీరాజనం పట్టారు. ఆయన జైలు నుంచి సాయంత్రం విడుదలైతే విజయ వాడ చేరేసరికి మరుసటి రోజు తెల్లవారు జా ము అయిందంటే..ఆయనపై జనానికి ఉన్న నమ్మకానికి అంతకంటే రుజువేం కావాలి.

మళ్లీ పుష్కరాలకు ఆయనే..

గత పుష్కరాలకు చంద్రబాబు ఏకంగా 12 రోజులు ముఖ్యమంత్రి హోదాలో రాజమ హేంద్ర వరంలోనే బస చేశారు. కేబినెట్ సమా వేశం సైతం ఇక్కడే నిర్వహించారు. గోదావరి ఘాట్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చా రు. దేశంలోనే పెద్దదైనా కోటిలింగాల ఘా ట్‌ను అప్పుడు నిర్మించుకున్నాం. ఆయనే స్వ యంగా లోటు పాట్లను తెలుసుకుని తక్షణ పరి ష్కారం చూపిస్తూ పుష్కరాలను ఔరా అని పించారు. బ్రిటిష్ వాళ్లు నాలుక తిరగక చారిత్రక నగ రానికి మార్చేసిన పేరును మళ్లీ తీసుకొచ్చారు. రాజమండ్రి పేరును రాజమహేంద్రవరంగా మార్పు చేస్తూ ఇక్కడే చంద్రబాబు ప్రకటన చేశారు. 2027లో మళ్లీ అయన చేతి తోనే పుష్కరాల క్రతువును గోదారమ్మ నిర్వ హించుకోనుంది. ఈ సారి మరింత ఘనంగా చేయాలనే తలంపుతో సీఎం చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు.

18న నన్నయ వర్శిటీలో మెగా యోగాంధ్ర

దివాన్‌చెరువు, జూన్10(ఆంధ్రజ్యోతి):ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 18 న మెగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తు న్నామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు అను బంధకళాశాలలు దీనిలో భాగస్వామ్యమై విజ యవంతం చేయాలని కోరారు. విశ్వవిద్యాల యంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికార్లుతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్ర మం నిర్వహిస్తుందన్నారు. నన్నయ విశ్వవి ద్యాలయంలో 18న నిర్వహిస్తున్న మెగా యో గాంధ్ర కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకు లు , విద్యార్థులు భాగస్వాములు కావాలని కో రారు. ఎన్.ఎస్.ఎస్. పీవోలు కళాశాలల యా జమాన్యాలు యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యే క శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులందరూ యోగాంధ్ర పోర్టల్‌లో నమోదు చేయించుకునే విధంగా అధ్యాపకులు పనిచేయాలన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా అన్ని కళాశాలల ప్రాంగణా లలోనూ యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా ని ర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎ స్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీ గొడౌన్‌లో మంటలు



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట శివారులో ఉన్న తరణి కెమికల్ ఫ్యాక్టరీ గొడౌన్‌లో మంగళవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.. ఆ గొడౌన్‌లో పెద్ద ఎత్తున కెమికల్ నిల్వ ఉన్నట్టు సమాచారం. ఆ ఫ్యాక్టరీ చుట్టూ జనావాసాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. 7

రూ.3400.77 కోట్లు.. 1368 పనులు

రాజమహేంద్రవరం, జూన్ 10 (ఆంధ్ర జ్యోతి) : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన పనుల ప్రారంభం, చేయబోయే పనులకు శంకుస్థాపనలో బుధ వారం జిల్లా వ్యాప్తంగా వేడుకగా జరగను న్నాయి.ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్టు కలె క్టర్ పి.ప్రశాంతి తెలిపారు.జిల్లాలో ఎంఈఎం ఎస్ఐడీసీఎంసీ ద్వారా రూ.11 కోట్లతో 1 పని, డ్వామా ద్వారా రూ.157.41 కోట్లతో 982 పనులు, ఆర్ఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్‌తో రూ.18.47 కోట్లతో 17 పనులు, పంచాయతీరాజ్ రూ. 34.23 కోట్లతో 100 పనులు, ఆర్అండ్‌బీ రూ.12.5 కోట్లతో 8 పనులు, ఆర్‌డబ్ల్యుఎస్ 3వేల 56 కోట్ల 90 లక్షలతో 15 పనులు, ఏపీఈపీడీసీఎల్ రూ. 103.7 కోట్లతో 141 పనులు,రుడా ఆధ్వర్యంలో 3 కోట్ల 30 లక్షలతో 7 పనులు, 15వ ఫైనాన్స్ నిధుల రూ.17.79 కోట్లతో 57 పనులు, సోషల్ వెల్ఫేర్ రూ.3.79 కోట్లతో 22 పనులు, ఆర్ ఎంసీ జనరల్ ఫండ్స్ రూ.12.31 కోట్లతో 108 పనులు చేపట్టనున్నారు. వీటిలో కొన్ని ప్రారం భోత్సవాలు,శంకుస్థాపనలు ఉన్నాయి.జిల్లాలో కొత్తగా ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లు 2599 మందికి రూ. కోటి 39లక్షల 6వేల లబ్ధి చేకూరనుంది.

స్కూల్ బ్యాగ్ ... బరువు తగ్గింది



1, 2 తరగతుల సెమిస్టర్-1 విద్యార్థులకు ఇచ్చే తెలుగు, ఇంగ్లిషు, గణితం కలిపి ఉన్న పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్‌లు

- సెమిస్టర్ విధానంలో పాఠ్య పుస్తకాలు ముద్రణ
- 1నుంచి 9వ తరగతి వరకు రెండు సెమిస్టర్లు
- పదో తరగతికి మాత్రం పూర్వ పద్ధతిలోనే
- విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రూపకల్పన

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల స్కూలు బ్యాగ్ బరువు తగ్గనున్నది. విద్యాశాఖలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా పాఠ్య పుస్తకాలను సెమిస్టర్ విధానంలో ముద్రించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో టెక్స్ట్‌బుక్స్ రూపొందించారు. పుస్తకాలు అన్నింటినీ ఒకేసారి పాఠశాలలకు తీసుకువెళ్లే ఇబ్బంది తప్పడంతో పాటు వారిపై ఒత్తిడి తగ్గేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా శాఖా మంత్రిగా ఉన్న నారా లోకేశ్ విద్యారంగంలో మార్పులు తీసుకురావడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరిగేలా దృష్టిసారించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాల విధానాన్ని పూర్తిగా మార్చివేశారు. విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించి, అదే సమయంలో గతంలో కంటే సులువుగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునే విధంగా పుస్తకాల రూపొందించేలా చర్యలు చేపట్టి వాటిని ఈ విద్యా సంవత్సరం నుంచే అందుబాటులోకి తీసుకువచ్చారు.

● ఆకర్షణీయంగా

పాఠ్యపుస్తకాలు మూస పద్ధతిలో కాకుండా అత్యంత ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు తమకు ఇచ్చిన పుస్తకాలను చూడగానే అందులోకి వెళ్లి చదివేందుకు ఆసక్తిగా వీటిని రూపొందించారు. ప్రతి పేజీ ఆసక్తికరంగా ఉండేలా తీర్చిదిద్దారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివేలా వీటిని రూపొందించినట్టు విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారి తెలిపారు.

●1వ తరగతికి గతంలో 8 పాఠ్యపుస్తకాలు ... ఇప్పుడు 2+2

ప్రభుత్వ, మండల పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతిలోకి విద్యార్థులు ప్రవేశించగానే ఇప్పటిదాకా 8 పాఠ్యపుస్తకాలు ఇచ్చేవారు. వీటిని చూసేసరికి వారిలో ఒక విధమైన భయం కలిగేది. స్కూల్ బ్యాగ్‌లోనూ ఈ పుస్తకాల బరువు అధికంగా ఉండేది. ఇప్పుడు ఈ విధానానికి స్వస్తి పలికారు. ఇప్పుడు తెలుగు, ఇంగ్లిషు, లెక్కలుకు కలిపి ఒకే పాఠ్య పుస్తకం రూపొందించారు. దీనిని సెమిస్టర్-1కు ఒక పుస్తకం, ఒక వర్క్‌బుక్, సెమిస్టర్-2కు ఇదే రీతిలో రెండు పుస్తకాలు అందించనున్నారు. 1వ తరగతికి వచ్చే విద్యార్థి కేవలం బ్యాగ్‌లో ఒక పాఠ్యపుస్తకం, ఒక వర్క్‌బుక్ తీసుకొస్తే (నోటు పుస్తకాలు అదనం) సరిపోతుంది. రెండో తరగతికీ ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు. 8 పాఠ్యపుస్తకాల స్థానంలో 2+2 పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి.

● 1 నుంచి 10వ తరగతి వరకు మారిన టెక్స్ట్ బుక్స్



పదో తరగతి పాఠ్యపుస్తకాలు

● 3 నుంచి 5వ తరగతి వరకు

3 నుంచి 5వ తరగతి వరకు గతంలో 12 పాఠ్యపుస్తకాలు ఉండేవి. ఇప్పుడు అమల్లోకి వచ్చిన సెమిస్టర్ విధానం వల్ల కేవలం నాలుగు పాఠ్య పుస్తకాలు తీసుకెళ్తే సరిపోతుంది. తెలుగు, ఇంగ్లీషు లాంగ్వేజ్ సబ్జెక్టులకు ఒక పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్, నాన్ లాంగ్వేజ్ సబ్జక్టులు లెక్కలు, పరిసరాల విజ్ఞానం (ఈవీఎస్)లకు కలిపి ఒక పాఠ్యపుస్తకం, ఒక వర్క్‌బుక్ ఉంటుంది. సెమిస్టర్-1కు నాలుగు పుస్తకాలు, సెమిస్టర్-2కు నాలుగు పుస్తకాలు ఉంటాయి.

● 6వ తరగతి నుంచి ఇలా

6వ తరగతి నుంచి 9 వరకు పాఠ్యపుస్తకాల రూపకల్పనలో సమూల మార్పులు చేశారు. ఆరో తరగతిలో పాత పద్ధతిలో 9 పాఠ్యపుస్తకాలు ఉండేవి. సెమిస్టర్ విధానం వల్ల వీటి సంఖ్య ఆరుకి తగ్గింది. తెలుగు, ఇంగ్లిషు, హిందీకి కలిపి ఒకటి ... లెక్కలు, జనరల్ సైన్స్, సోషల్ స్టడీస్‌కు వేర్వేరుగా పాఠ్యపుస్తకాలు, తెలుగు, ఇంగ్లీషుకు కలిపి ఒకటి.... లెక్కలు, సైన్స్‌సోషల్‌కు కలిపి రెడీనెస్ ప్రోగ్రాం పుస్తకాలు మొత్తం కలిపి ఆరు పుస్తకాలు రూపొందించారు. సెమిస్టర్ 1, 2లకు 6+6 విధానంలో పుస్తకాలు అందజేస్తారు. 7వ తరగతికి గతంలో 9 పుస్తకాలు, 8 కి గతంలో 14 పాఠ్యపుస్తకాలు ఉండగా, వీటిని నాలుగింటికి తగ్గించారు. లాం గ్వేజ్ సబ్జెక్టులు తెలుగు, ఇంగ్లిషు, హిందీలకు కలిపి ఒక పుస్తకం, లెక్కలు, సైన్స్, సోషల్‌కు మూడుపుస్తకాలు రూపొందించారు. సెమిస్టర్ 1, 2లకు 4+4 విధానంలో పాఠ్యపుస్తకాలు అందజేస్తారు. 9వ తరగతికి గతంలో 17 పాఠ్యపుస్తకాలు ఉండేవి. వీటిని ఐదుకి తగ్గించారు. లాంగ్వేజ్ సబ్జెక్టులు తెలుగు, ఇంగ్లిషు, హిందీకు కలిపి ఒక పుస్తకం.... లెక్కలు, సైన్స్‌సోషల్‌కు మూడుపుస్తకాలు,ఇంగ్లిషు వర్క్‌బుక్ ఉంటాయి. వీటిని సెమిస్టర్ 1,2కు 5+5 పుస్తకాలు అందజేస్తారు.

●పదో తరగతి పాత విధానంలోనే

పదిలో సెమిస్టర్ విధానాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో అమలుచేయట్లేదు. పాత పద్ధతిలో 14 పాఠ్యపుస్తకాలు ఉండేవి. ఇప్పుడు 10 అందుబాటులోకి రానున్నాయి. వీరికి పూర్వ వి. దానంలోనే పరీక్షలు జరుగుతాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు లెక్కలు, ఫిజికల్, బయోలాజికల్ సైన్స్‌లు, జాగ్రఫీ, ఎకనామిక్స్, హిస్టరీ పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీషువర్క్‌బుక్అందజేస్తారు.

● డిక్షనరీలు

విద్యార్థులకు డిక్షనరీలు అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. 1వ తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీ, 6వ విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అందజేస్తారు. ఇప్పటికే ఇవి మండల కేంద్రాలకు చేరాయి. దీనివల్ల ఇంగ్లిషుపై విద్యార్థులకు పట్టు పెరుగుతుందని భావిస్తున్నారు.

● పరీక్షా విధానంలో మార్పులు

మారిన పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా పరీక్షల విధానంలోనూ మార్పులు చేశారు. గతంలో ఫార్మాటివ్ ఎసెస్‌మెంట్లుగా వ్యవహరించే యూనిట్ టెస్టులను ఇక సెల్ఫ్‌ఎసెస్‌మెంట్ టెస్టులుగా పిలుస్తారు.సెమిస్టర్-1కు రెండు, సెమిస్టర్-2 రెండుటెస్టులు ఉండనున్నాయి. సెమిస్టర్-1కు సంబంధించి సమ్మేటివ్ ఎసెస్‌మెం ట్-1 నిర్వహిస్తారు.సమ్మేటివ్‌ఎసెస్‌మెంట్‌లో మాత్రం సెమిస్టర్-2, 1కు సంబంధించి సబ్జెక్టులతో ప్రశ్నలుంటాయి. అయితే విద్యార్థులు సెమిస్టర్-1 పూర్తైన తర్వాత ఆ పుస్తకాలను పాఠశాలలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. దీంతో విద్యార్థుల స్కూల్‌బ్యాగ్‌ల్లో బరువు తగ్గుతుంది. మారిన విధానంలో విద్యార్థులు మరింత సులభంగా, ఆసక్తిగా పాఠ్యాంశాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని విద్యావేత్తలు చెప్తున్నారు.



3 నుంచి 5వ తరగతుల పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు



6 నుంచి 9వ తరగతి పాఠ్యపుస్తకాలు

డీజీ లక్ష్మీల చేతికి... సీఎల్ఎఫ్ సేవలు

- ఎస్‌హెచ్‌జీలో మహిళల స్వయం ఉపాధికి మరో పథకం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 902 మంది మహిళలు ఎంపిక
- డిగ్రీ పూర్తి చేసి కంప్యూటర్‌లో నైపుణ్యం ఉన్న మహిళలకు ఛాన్స్
- మీ సేవా కేంద్రాల్లోని అన్ని సేవలూ ఈ సెంటర్ల ద్వారా పొందవచ్చు
- జూన్ నెలాఖరుకి ప్రారంభిం చేందుకు మెప్మా సన్నాహాలు



కాకినాడ కార్పొరేషన్ మెప్మా కార్యాలయంలో డిజిటల్ లక్ష్మిగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న అభ్యర్థులు

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 10 (ఆంధ్రజ్యోతి):డిజిటల్ ఇండియాలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పట్టణాల్లో స్లమ్ లెవల్ ఫెడరేషన్(ఎస్ఎల్ఎఫ్) డిజిలక్ష్మి లక్ష్మి కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే మెప్మా అధికారులు చర్యలు చేపట్టారు. మీసేవా కేంద్రాల్లో అందించే వివిధ రకాల డిజిటల్ సేవలను ఇకపై ఈ సెంటర్లలో ఎంపికైన పొదుపుసంఘాల మహిళలు అందించనున్నారు. మహిళల ఎంపిక రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఈ నెలాఖరుకి ఇవి ప్రారంభం కానున్నాయి.

● సెంటర్‌కి ఒక్కరు..

సెంటర్‌కి ఒక్కరు ఉపాధి పొందవచ్చు. నెలకు రూ.15 నుంచి రూ.20వేల వరకు ఆదాయం వస్తుంది. ఈ సెంటర్ల ఏర్పాటుకు పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ లెవల్ సమాఖ్య(ఎస్ఎల్ఎఫ్) పరిధిలోని పొదుపు సంఘం నుంచి డిగ్రీ చదివిన వారిని ఎంపిక చేస్తున్నారు. ఒక్కొక్క ఎస్ఎల్ఎఫ్ పరిధిలో 25 స్వయం సహాయక సంఘాలు ఉంటాయి. వీటిలో 250 మంది సభ్యులు ఉన్నారు. ఒక్కొక్క ఎస్ఎల్ఎఫ్ నుంచి ఒక మహిళను డీజీ లక్ష్మీ సేవలకు ఎంపిక చేస్తున్నారు. ఎంపికైన మహిళకు రూ. రెండు లక్షల రుణం అందిస్తారు. ఈ మొత్తంతో కంప్యూటర్, దానికి అనుబంధ పరికరాలు సమకూర్చుకోవచ్చు.

● సేవలు ఇలా..

ఈ డీజీ లక్ష్మీల ద్వారా ఈశ్రమ్, రేషన్ కార్డులు, పాస్‌పోర్టు, ఆధార్, ఓటరుకార్డు, జనన, మరణ ధృవీకరణల మంజూరు, బ్యాంక్ ఖాతా తెరవడం, డబ్బులు డిపాజిట్, విత్‌డ్రా వంటి బ్యాంకింగ్ సేవలు ఉంటాయి. ఈ విద్యార్థులకు సర్టిఫికెట్లు, వివిధ కోర్సుల్లో చేరడానికి నమోదు, ఆరోగ్యబీమా పాలసీలు, వ్యవసాయ సేవలందిస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 902కి ఇప్పటికే 500 మంది ఎంపికయ్యారు. కాకినాడ జిల్లాలో 450 కి 296 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 319 కి 116 మంది, అంబేడ్కర్ కోనసీమలో 133కి 87 మంది డీజీ లక్ష్మీలుగా ఎంపికయ్యారు.

●మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వివిధ రూపాల్లో ఉపాధి పొందేందుకు తోడ్పాటును కల్పిస్తుంది. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో డీజీ లక్ష్మీ కామన్ సర్వీస్ సెంటర్ల (ఎస్ఎల్ఎఫ్) ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఈ సెంటర్ల ద్వారా ప్రజలకు డిజిటల్ సేవలు అందిస్తూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేలా ఈ పథకం రూపొందించబడింది.

● అర్హతలు ఇవీ ...

స్వయం సహాయక సంఘాల్లో మూడేళ్ళ తప్పనిసరిగా పొదుపు చేసి ఉండాలి.

- 21 నుంచి 45 సంవత్సరాల వయస్సు .
- డీజీ లక్ష్మీ పథకానికి ఎంపికైన మహిళలకు రూ.రెండు లక్షల రుణం ఇస్తారు.
- ఈ మొత్తంతో డిజిటల్ సేవలు అందించేందుకు గాను కంప్యూటర్, అవసరమైన పరికరాలను కొనుగోలు చేస్తారు.
- ఇంకా మిగిలిన మొత్తంతో కామన్ సర్వీస్ సెంటర్లలో జిరాక్స్ వంటి ఇతరత్రా వ్యాపారాలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
- సీఎస్సీ సేవలు అందించే ఈ గవర్నెస్‌లో మెప్మా త్వరలో ఒప్పందం కుదుర్చుకోనుంది.

● లక్ష్యం చేరేందుకు కృషి

- బి.ప్రియంవద, పీడీ, మెప్మా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

డిజిలక్ష్మీ లక్ష్మీ కార్యక్రమంలో జిల్లాకు 300 మంది లక్ష్యంగా ఇచ్చారు. మున్సిపాల్టీల వారీగా ఇచ్చిన లక్ష్యాలను అందుకునేందుకు మహిళలకు అవగాహన కల్పించి దరఖాస్తులు చేసుకునేలా చర్యలు చేపట్టాం. ఎంపికైన మహిళలకు శిక్షణ ఇస్తాం. తర్వాత కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తారు.

ఆగ్రహ జ్వాలలు

- సాక్షి మీడియాపై మిన్నంటుతున్న నిరసనలు
- రాజానగరంలోని సాక్షి పత్రిక ముద్రణా కార్యాలయం వద్ద కూటమి నిరసన
- సాక్షి పత్రిక ప్రతులు దగ్ధంచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహిళలు
- సాక్షి నేమ్ హోర్డింగ్ ధ్వంసం
- హోర్డింగ్ తొలగింపులో రక్తం కారుతున్నా ఆగని ఆగ్రహావేశాలు
- సాక్షి చానల్ అనుమతులు రద్దు చేయాలి
- పోలీసులు అడ్డుకున్నా ఆగని ఆందోళనలు
- వైఎస్ భారతీరెడ్డి క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు



ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సాక్షి ముద్రణ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు



ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న మహిళలు

రాజానగరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సాక్షి మీడియాపై మహిళల ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం లేకపోయింది. నవ్యాంధ్ర రాజధాని అమరావతి, మహిళలపై సాక్షి మీడియా చేసిన అసభ్య వ్యాఖ్యలను నిరసిస్తూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో భారీసంఖ్యలో తరలి వచ్చి రాజానగరంలోని సాక్షి ముద్రణా కార్యాలయం వద్దకు మంగళవారం చేరుకుని ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి మీడియా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు సాక్షి పత్రిక ప్రతులను దహనం చేశారు. సాక్షి ముద్రణ కార్యాలయానికి సంబంధించిన స్టీలు అక్షరాల హోర్డింగ్‌ను మహిళలు ధ్వంసం చేశారు. హోర్డింగ్ తొలగింపులో మహిళ చేతులు తెగి రక్తం కారుతున్నా, పోలీసులు వారిస్తున్నా లెక్కచేయకుండా సాక్షి హోర్డింగ్‌ను ధ్వంసం చేసేవరకు మహిళల ఆగ్రహావేశాలు ఆగలేదు. మహిళలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన సాక్షి మీడియా అనుమతులు రద్దు చేయాలని, వైస్.భారతీరెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ పెద్దఎత్తున నినదిస్తూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డితో కలిసి మహిళలు భారీసంఖ్యలో కార్యాలయం ఎదుట బైఠాయించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో భారీసంఖ్యలో మహిళలు, వీరమహిళలు, జనసైనికులు చేరుకుని వైస్.భారతి, సాక్షి మీడియాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముద్రణ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరాతిపై జగన్ విషం కక్కుతున్నారు

● ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

గత ఐదేళ్లుగా విధ్వంసపాలన చేసిన జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి కంటే రాక్షస పాలనే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎక్కడ ఉందో చెప్పలేని పరిస్థితుల్లో కాలం గడిచిపోయిందన్నారు. ఇప్పుడు అద్భుతమైన అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా రావడంపై సంతోషించడంమాని ఈరోజు అమరావతిపై జగన్ విషం కక్కుతున్నారన్నారు. అమరావతిపై సాక్షి మీడియాలో మహిళలను కించపరిస్తూ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకర మన్నారు. దీనికి జగన్, వైఎస్ భారతి బాధ్యత వహిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి రాకూడదనే దురుద్దేశ్యంలో అటువంటి చర్యలకు పూనుకుంటున్నారన్నారు. మహిళలను కించపరిచిన జర్నలిస్టులను సాక్షి మీడియా నుంచి తొలగించాలని ఎమ్మెల్యే బత్తుల డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

● అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గత ఐదేళ్లు జగన్మోహన్‌రెడ్డి మహిళలను కించపర్చడం, అమరాతి కోసం సహకరించిన రైతులనుసైతం కించపరుస్తూ వచ్చారు. మహిళలను కూడా చూడకుండా దాష్టీకం చేశారన్నారు. మహిళల శీలాన్ని కించపరుస్తూ సొంత మీడియాలో తీవ్రమైన వ్యాఖ్యలు చేశారన్నారు. తక్షణమే సాక్షి మీడియాను రద్దు చేయాలని, భారతీరెడ్డిని, కృష్ణంరెడ్డిని అరెస్టుచేసి చట్టపరమైన శిక్ష విధించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హెచ్చరిస్తున్నామన్నారు.

సంప్రదాయం ఉట్టిపడేలా మరిడమ్మ ఉయ్యాల తాళ్ల ఉత్సవం



ఉయ్యాల తాళ్ల ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

పెద్దాపురం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నిత్యం భక్తులతో కొలవబడే పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఉయ్యాలతాళ్ల ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జ్యేష్ఠ పౌర్ణమి నాడు అమ్మవారి జాగరణ ఉత్సవానికి 15 రోజుల ముందు ఈ ఉయ్యాల తాళ్ల ఉత్సవాన్ని కోలాహలంగా నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆచారంగా వస్తోంది. అన్ని సామాజికవర్గాలకు చెందిన ప్రజలు ఈకార్యక్రమంలో పాల్గొని నిర్వహించడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామంలోని కోట ముందుకు చెందిన దళిత యువకులు రైతులు ఇచ్చిన రెండు తాటి చెట్లకు ప్రత్యేక పూజలుచేసి వాటిని నరికి పట్టణ వీధులగుండా మోసుకుంటూ తీసుకురావడం రివాజుగా వస్తోంది. ప్రత్యేక డప్పు వాయిద్యాలు, గరగలతో వాటిని మోసుకువచ్చి భాజాభజంత్రీలు నడుమ తీసుకువచ్చిన తాటిచెట్లతో మరిడమ్మ అమ్మవారి ఆలయం ముందు ఊయ లవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కురం విజయలక్ష్మీ, సిబ్బంది రమణ, శివ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఏజెన్సీ సమీప గ్రామాలకు ఆర్టీసీ సేవలు నిలిపివేత



పురుషోత్తపట్నం ఆర్టీసీ బస్సును సీతానగరం బస్టాండ్ వద్ద నిలపివేసిన పోలీసులు

సీతానగరం, జూన్ 10(ఆంధ్రజ్యోతి) పురుషోత్తపట్నం గ్రామం ఏజెన్సీ ఏరియాకు అతి సమీపంలో ఉండడంతో మంగళవారం సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వెళ్లే ఆర్టీసీ బస్సులను సీతానగరం పోలీసులు నిలిపివేశారు. రాష్ట్రబంద్‌కు నక్సలైట్లు పిలుపునివ్వడంతో అధికారుల ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం నుంచి పురుషోత్తపట్నం వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు సుమారు 30మంది ప్రయాణికులతో రాజమహేంద్రవరం నుంచి పురుషోత్తపట్నం వెళుతూ సీతానగరం బస్టాండ్‌వద్దకు చేరేసరికి సీతానగరం పోలీసులు నిలపివేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజెన్సీ సమీపంలో ఉన్న పురుషోత్తపట్నం బస్సులు వెళ్లడానికి వీలులేదని చెప్పడంతో కండక్టర్ ప్రయాణికులను సీతానగరం బస్టాండ్‌వద్దనే దింపేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆటోలలోను ప్రైవేటు వాహనాలలోను గమ్యస్థానం చేరుకున్నారు.

నేడు జగన్నాథపురంలో ఏరువాక కార్యక్రమం

గోపాలపురం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఏరువాక పూర్ణిమ సందర్భంగా ప్రతీఏటా ఖరీఫ్ సీజన్ ముందు ఏరువాక కార్యక్రమాన్ని రైతులు నిర్వహిస్తుంటారు. అందులోభాగంగా ఈ ఏడాది మండలంలోని జగన్నాధపురం గ్రామంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వ్యవసాయాధికారి రాజారావు మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, జిల్లా కలెక్టర్ పీ.ప్రశాంతి, జిల్లా వ్యవసాయాధికారి వస్తారన్నారు. రైతులు తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.



ఏరువాక కార్యక్రమానికి ముస్తాబవుతున్న ఎడ్లబండి

ఎమ్మెల్సీ పేరాబత్తులకు ఉపాధ్యాయసంఘాల సత్కారం



ఎమ్మెల్సీ పేరాబత్తులను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కాకినాడరూరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రభుత్వం ఎస్జీటీలకు తలపెట్టిన వెబ్ కౌన్సెలింగ్‌ను రద్దుచేసి మాన్యువల్‌గా కౌన్సెలింగ్ జరిపించాలని కోరుతూ పలు ఉపాధ్యాయ సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరాన్ని కలిసి కోరారు. ఆయన ఈ సమస్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లగా కౌన్సెలింగ్‌ను మాన్యువల్‌గా జరిపేందుకు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం ఎమ్మెల్సీ రాజశేఖరాన్ని ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటరమణ, శ్రీనివాస్, కామేశ్వరరావు, కాశీ విశ్వనాథ్, జ్యోతి, చినబాబు, రామకృష్ణ, శ్రీను, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్వీయ పరిరక్షణతో...
కొవిడ్‌కు చెక్!

- దేశంలో కలకలం రేపుతున్న కేసులు
- నిర్లక్ష్యం వద్దంటున్న వైద్య నిపుణులు
- అప్రమత్తంగా ఉండాలని సూచనలు





జీజీహెచ్ (కాకినాడ) జూన్10 (ఆంధ్రజ్యోతి): కొవిడ్- 19 కరోనా వైరస్ రకరకాల వేరియంట్‌లలో ప్రపంచవ్యాప్తంగా అతి వేగంగా గాలిలో విస్తరించి అన్ని దేశాలను అతలాకుతలం చేసి లక్షల్లో ప్రజలను మృత్యుఒడికి తీసుకెళ్లింది. కుటుంబ వ్యవస్థ కకావికలమై ఆఖరికి రక్తం పంచుకు పుట్టినవారిని కడచూపు చూసుకోలేని దుస్థితిని తెచ్చింది. రెండున్నరేళ్లు విరుచుకుపడిన వైరస్ మహమ్మారి జనాలను మింగేసిన తరువాత శాంతించింది. కుటుంబాలను కోల్పోయి పీడకలలాంటి చేదు జ్ఞాపకాల నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమాజాన్ని మళ్లీ కరోనా వైరస్ మరో వేరియంట్‌లో కలవరం పెడుతోంది. దీంతో ప్రపంచం మరోసారి భయంతో వణికిపోతుంది. అయితే గతంలో వేరియంట్‌లంత ప్రభావం ప్రస్తుత వైరస్‌లో లేకపోయిన అప్రమత్తంగా ఉండడం ఎంతైనా అవసరమని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వీయ పరిరక్షణతో కొవిడ్‌కు చెక్ పెట్టవచ్చని వారు సూచిస్తున్నారు.

ముందస్తు జాగ్రత్త చర్యలు..

కొవిడ్ కేసులు పెరగడానికి వ్యాధినిరోధక శక్తి క్షీణించడం ప్రధాన కారణం. ఇలా ఉన్నవారికి త్వరితగతిన వైరస్ సోకుతుంది. భారతదేశంలో తాజాగా కరోనా కేసులు పెరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వైరస్ లక్షణాలు ఉన్నవారికి ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు పెంచాలని సూచించింది. దుష్పరిణామాలు చోటుచేసుకోకుండా ఉండాలంటే వైద్య చికిత్స కన్నా ముందుగా స్వీయ పరిరక్షణతో కూడిన ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తే కరోనా మహమ్మారికి చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మాస్క్‌లు పెట్టుకోవడం, భౌతికదూరం పాటించడం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, వంటిని,ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలంటున్నారు.

జీజీహెచ్‌లో అన్ని వసతులతో కూడిన వైద్యం



జీజీహెచ్ ఈఎన్‌టీ విభాగంలో 26 ఐసీయూ పడకలతో కూడిన ప్రత్యేక కొవిడ్ వార్డును ఏర్పాటు చేశాం. వెంటిలేటర్‌లు, మందులు, మెడిసన్, పల్మనాలజీ, అనస్థీషియా వైద్య నిపుణులతో 24 గంటలు నిరంతరప్రాయంగా వైద్య సేవలందించేందుకు సంసిద్ధంగా ఉన్నాం. ఈ ఏడాది కరోనా వైరస్ కొత్త వేరియంట్ రూపుదాల్చిన నాటి నుంచి ఇప్పటివరకు కాకినాడ జీజీహెచ్‌లో 399 కొవిడ్ టెస్ట్‌లు చేయగా వారిలో 54 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అయితే వీరిలో నలుగురు జీజీహెచ్‌లో చేరి చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం మరో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. దగ్గు, జలుబు, నిరంతరప్రాయంగా ముక్కు నుంచి నీరు కారడం తదితర లక్షణాలుంటే వెంటనే జీజీహెచ్‌కు వచ్చి ఆర్‌టీపీసీఆర్ టెస్ట్ చేయించుకోవాలి. ముఖ్యంగా మాస్క్ పెట్టుకోవడం, సబ్బుతో చేతులను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవడం, ఎప్పటికప్పుడు శానిటైజ్ చేసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ స్వీయ పరిరక్షణ పాటిస్తే కరోనాకు చెక్ పెట్టవచ్చు.

డాక్టర్ లావణ్యకుమారి, సూపరింటెండెంట్, జీజీహెచ్

ఆంజనేయస్వామి విగ్రహాన్ని బయటపడేసిన దుండగులు

కాకినాడ జిల్లా తొండంగి మండలం చింతకాయలపేట గ్రామంలో ఘటన

తొండంగి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్ళపురం శివారు చింతకాయలపేటలో గుర్తుతెలియని దుండగులుఆంజనేయస్వామి విగ్రహాన్ని గుడి నుంచి తీసుకొచ్చి బయటపడేశారు. మంగళవారం ఉదయం సీతారాముల ఆలయంలో ఉన్న ఆంజనేయ విగ్రహాన్ని గుడిబయట పడేసి ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విగ్రహానికి ఉన్న కిరీటం కొంతమేర ధ్వంసమైంది. ఆలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు ఉండగా నమస్కార ముద్రలో ఉన్న ఆంజనేయ విగ్రహాన్ని పీఠంతో సహాబయటకు తీసుకొచ్చి బయటపడేశారు. ముందు హాలులో ఉన్న ఫ్యానుకు కొంతమేర నష్టం కలిగించారు. మద్యం మత్తులో ఉన్న ఆకతాయిల పనై ఉండొచ్చని కొందరు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, తొండంగి ఎస్ఐ జగన్మోహన్ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులతో మాట్లాడారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, విచారణ జరిపి నిందితులను త్వరలో అదుపులోకి తీసుకుంటామన్నారు. హనుమాన్‌దళ్ అధ్యక్షుడు గణేష్ కన్నా, వెంకటరాయుడు ఆలయాన్ని పరిశీలించారు.



వంచేసిన ఫ్యాను రెక్కలు



బయటపడేసి ఉన్న విగ్రహం

బీచ్‌లో స్నానానికి దిగి యువకుడి మృతి

» మరొకరు గల్లంతు » కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో ఘటన



మరణించిన హరికిశోర్ (ఫైల్)

ఉప్పలగుప్తం/ అంబాజీపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం బీచ్ వద్ద మంగళవారం యువకుడు మృతిచెందగా మరొకరు గల్లంతయ్యారు. అంబాజీపేట, అయినవిల్లి మండలాలకు చెందిన ఐదుగురు యువకులు ఎస్.యానాం బీచ్‌కు వచ్చి సముద్రంలో స్నానాలకు దిగారు. వారిలో అంబాజీపేట మండలం మాచవరానికి చెందిన యాళ్ళ హరికిశోర్(19), అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన ఇసుకపట్ల జస్వంత్(19) సముద్రంలో గల్లంతయ్యారు. జస్వంత్‌ను కాపాడే ప్రయత్నంలో హరికిశోర్ గల్లంతయినట్టు సహచరులు చెపుతున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న ఉప్పలగుప్తం ఎస్ఐ సీహెచ్ రాజేష్ సంఘటనా స్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. హరికిశోర్ మృతదేహం లభ్యం కాగా జస్వంత్ కోసం గాలిస్తున్నారు.

మాచవరంలో విషాదఛాయలు

హరికిశోర్ మృతితో మాచవరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుసుమవారిపేటలో కిశోర్ తల్లి నాగమణితో కలిసి అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నారు. అతడి స్వగ్రామం పి.గన్నవరం కాగా మాచవరం కుసుమవారిపేటలోని అమ్మమ్మ ఇంటి వద్దే ఉంటున్నాడు. ఓ ప్రవేట్ కంపెనీలో రికవరీ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. కాగా తండ్రి కుమార్ ఎస్.యానాంలో పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. కిశోర్ మృతి విషయం తెలిసి తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. స్థానికులు కన్నీటి పర్యాంతమయ్యారు. కిశోర్ తల్లి అమలాపురం ఏరియా ఆసుపత్రికి చేరుకుంది.

ఐషర్ వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి



సత్తిబాబు (ఫైల్)

ఏలేశ్వరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మంగళవారం చిన్నింపేట గ్రామానికి చెందిన రఘుమండ సత్తిబాబు (32) మృతిచెందాడు. స్వగ్రామం నుంచి సైకిల్‌పై తాను పని చేసే అవంతి కర్మాగారానికి వెళ్తుండగా మార్గం మధ్యలో విశాఖపట్నం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఐషర్ వ్యాన్ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన సత్తిబాబును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. అతడికి తలిదండ్రులు, అన్నయ్య ఉన్నారు. తండ్రి అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు.

ట్యాంకు పై నుంచి దూకి...



మరణించిన సూరిబాబు

మండపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా మండపేట పట్టణంలోని బూరగుంట చెరువు వద్ద పురాతన వాటర్ ట్యాం కు పై నుంచి దూకి వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా వేట్లపాలెనికి మోర్త సూరిబాబు (30) భార్యతో కలిసి మండపేట మరదలు ఇంటికి వచ్చాడు. మతిస్థిమితం లేకపోవడంతో వైద్యం చేయిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం వాటర్ ట్యాంకు మెట్లు ఎక్కుతుండటంతో సమీపంలో పైలేరియా కార్యాలయ సిబ్బంది చూసి ట్యాంకు పైకి ఎక్కవద్దని వారించడంతో వెనుకవైపు సందులోకి దూకేశాడు. తీవ్ర గాయాలైన సూరిబాబును 108 అంబులెన్సులో మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ తరలిస్తుండగా మృతి చెందినట్టు తెలిపారు. సూరిబాబుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ చంటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలో పడి...

కె.గంగవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం కోటిపల్లి గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందాడు. పామర్రు ఎస్ఐ ఎస్.కె. జానీబాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రపురం మండలం తోటపేట గ్రామానికి చెందిన అల్లం రాజేష్ (35) సోమవారం కోటిపల్లి గుడికి వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదు. మంగళవారం కోటిపల్లి సుందరపల్లి సరిహద్దుల్లో గోదావరిలో మృతదేహన్ని గుర్తించారు. అది రాజేష్‌గా నిర్ధారణ అయ్యిందని, పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జానీ బాషా పేర్కొన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

సామర్లకోట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వే పోలీస్టేషన్ పరిధిలో పెద్దబ్రహ్మదేవం గ్రామం రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతున్న వృద్ధురాలిని వేగంగా వెళ్తున్న రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. రైల్వే పోలీసులు అందించిన సమా చారం మేరకు.. మరణించిన వృద్ధురాలిని పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన తోటకూర సీతమ్మ (74)గా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. గత కొంతకాలంగా మతిస్థిమితం లేని సీతమ్మను ఇంటి వద్దే ఉంచి మంగళవారం సమీప బంధువుల ఇంట జరిగిన శుభ కార్యక్రమానికి వెళ్లగా వృ ద్ధురాలు ఇంటి నుంచి పట్టాల వద్దకు చేరుకుని పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు, కేసు నమోదు చేసినట్టు దర్యాప్తు చేస్తున్నట్టు సామర్లకోట రైల్వే పోలీసులు పేర్కొన్నారు.

డీజిల్ తరలిస్తున్న వ్యాన్ సీజ్

తాళ్లరేవు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): యానాం నుంచి కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడకు అక్రమంగా డీజిల్‌ను తరలిస్తున్న బొలెరో వ్యాన్‌ను తాళ్లరేవు మండలం పోలేకుర్రు చెక్ పోస్టు వద్ద మంగళవారం పట్టుకున్నట్టు కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి 850 లీటర్లు డీజిల్‌ని స్వాధీనం చేసుకున్నా మన్నారు. డీజిల్ తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఆయన చెప్పారు.



వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

అన్నవరం దేవస్థానంలో ఉద్యోగుల బదిలీలు

అన్నవరం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానం నుంచి ఆరుగురు ఉద్యోగులు బదిలీ అయ్యారు. ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా ఏఈవో పాలంకి జగ్గారావును సింహాచలం దేవస్థానానికి, సూపరింటెండెంట్ వి.సూర్యనారాయణ మూర్తిని విజయవాడ దేవస్థానానికి, సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో ఉన్న ఏ.శ్రీనివాసరావు ద్వారకా తిరుమలకు, ఎం.శ్రీనివాసరావును విజయవాడకు, జూనియర్ అసిస్టెంట్ కొంతం సతీష్ విజయవాడకు, బి.పవన్‌కుమార్‌ను ద్వారకా తిరుమలకు బదిలీ చేశారు. గతంలో అన్నవరం దేవస్థానం పేరెంట్ ఇన్‌స్టిట్యూట్ కలిగి ఇతర ఆలయాల్లో పనిచేస్తోన్న వారంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారు.

కూనవరం అటవీశాఖాధికారి బదిలీ

కూనవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కూనవరం అటవీ అధికారి కరుణాకర్ బదిలీ అయ్యారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రేంజ్‌కు బదిలీ అవ్వడం జరిగింది. కరుణాకర్ కూనవరం మండలంలో 8 నెలలు మాత్రమే పనిచేసినా విధుల్లో కీలక పాత్ర నిర్వహించారు. కొన్నినెలలు క్రితం ఈ ప్రాంతంలో అడవుల్లో సంచరించిన పెద్ద పులిని మళ్లీ దట్టమైన అడవుల్లోకి పంపించిన దాంట్లో కరుణాకర్ బృందం కీలకంగా వ్యవహరించింది.

ప్రత్తిపాడులో చోరీ

రూ.6 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు అపహరణ

ప్రత్తిపాడు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో మంగళవారం సాయంత్రం ఓ ఇంట్లో దొంగలు పడి రూ.6లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశారు. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. ప్రత్తిపాడు బైపాస్ రహదారిలో స్వామివివేకానంద విగ్రహం వద్ద ఉన్న నరేంద్రగిరి కొండ ఎదురుగా ఉన్న కంటిపూడి శివానంద భాస్కరరావుచౌదరికి చెందిన భవనంలో ఈ చోరీ జరిగింది. బీరువాలో ఉన్న 3 బంగారు నల్లపూసలహారాలు, 2.1 కిలోల వెండి కంచాలు, తదితర సామాగ్రిని అపహరించారు. భాస్కర చౌదరి లేని సమయంలో దుండగులు ఈ చోరీ జరిగినట్టు తెలుస్తుంది. దీనిపై సీఐ సూర్య అప్పారావు, ఎస్ఐ లక్ష్మీకాంతంలకు సమాచారం అందడంతో వారితో పాటు పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు కూడా ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ చోరీ ఘటనలో ఇద్దరు ఇంటి వద్దకు రాగా మరో ఇద్దరు నిరీక్షించినట్టు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీం కూడా రంగంలోకి దిగి నిందితుల వేలిముద్రలు, ఇతర ఆధారాల సేకరణ నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



చోరీ జరిగిన ఇంటిలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం

పిల్లలతో వివాహిత అదృశ్యం



అదృశ్యమైన దుర్గాదేవి, పూర్ణ, వెంకట సాయి

ధవళేశ్వరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఇద్దరి పిల్లలతో భర్త వద్దకు వెళుతున్నానని చెప్పి వెళ్లిన వివాహిత అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని కంచరపాలెంలో భర్త ప్రభుకుమార్, ఇద్దరి పిల్లలతో జీవిస్తున్న 34 ఏళ్ల జె.దుర్గాదేవి ఏప్రిల్‌లో తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ఎర్రకొండపై నివసిస్తున్న తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. తిరిగి మే 3న విశాఖపట్నం భర్త వద్దకు వెళ్లిపోతున్నానని పిల్లలతో కలిసి వెళ్లిపోయింది. అప్పటి నుంచి భర్త వద్దకు వెళ్లకుండా తిరిగి ధవళేశ్వరంలోని తల్లిదండ్రుల వద్దకు రాకుండా అదృశ్యమైంది. తన కుమార్తె, మనవలు ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు మంగళవారం ధవళేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వారి ఆచూకీ తెలిస్తే 94407 96586 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

ఆసుపత్రి నుంచి వ్యక్తి...



రామకృష్ణ

పిఠాపురం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పిఠాపురం మండలంలోని మంగితుర్తికి చెందిన పోలవరపు రామకృష్ణ(45)కు మే 31న ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆసుపత్రిలో చేర్పించారు. జూన్ 1న మధ్యాహ్నం 2.45గంటలకు తాను భోజనం పడుకుని ఉండగా ఆసుపత్రి నుంచి రామకృష్ణ వెళ్లిపోయినట్టు అతడి భార్య లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆసుపత్రి నుంచి వెళ్లే సమయంలో రామకృష్ణ ఆకుపచ్చ కలర్ ప్యాంటు, నీలం రంగుపై తెల్లని చారల షర్టు ధరించాడు. అతడి ఆచూకీ తెలిసినవారు పిఠాపురం పట్టణ పోలీసుస్టేషన్‌లో లేదా ఫోన్ నెంబర్లు 90301 31290, 9381992472, 9014194663, 8500005621కు తెలియజేయాలని పోలీసులు సూచించారు.

తప్పిపోయిన మూడేళ్ల బాలుడు
గంట వ్యవధిలోనే అప్పగింత



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

గొల్లప్రోలు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన మూడేళ్ల బాలుడి ఆచూకీని గంట వ్యవధిలోనే గొల్లప్రోలు పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణానికి చెందిన పబ్బిరెడ్డి పాపారావు, కావ్య తమ మూడేళ్ల కుమారుడు రిత్విక్ శ్రీహాన్‌ను తీసుకుని మార్కెట్ సెంటర్‌లో గల తన అన్నయ్య గట్టెం అప్పలరాజు ఇం టికి వెళ్లారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి వద్ద ఆడుకుంటూ ఉన్న శ్రీహాన్ కనిపించడం లేదని తల్లిదండ్రులు గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టారు. 216వ జాతీయ రహదారిపై గల అపర్ణా హోటల్ వద్ద బాలుడిని గుర్తించారు. అనంతరం సుహాన్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు. గంట వ్యవధిలోనే తమ కు మారుడి ఆచూకీ కనుగొని అప్పగించిన ఎస్ఐ రామకృష్ణ, పోలీసులకు పాపారావు, కావ్య దంపతులు, బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉమ్మడి జిల్లా పరిధిలో..
మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల బదిలీలు

సామర్లకోట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పలు మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్లను, మున్సిపల్ ఏఈలను బదిలీ చేస్తూ మున్సిపల్ ఇంజనీర్-ఇన్-చీఫ్ తాడేపల్లి కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాకినాడ కార్పొరేషన్‌గా డీఈఈగా పనిచేస్తున్న కేవీవీ సత్యనారాయణను అమలాపురం మున్సిపాల్టీకి బదిలీ చేశారు. అమలాపురం డీఈఈగా పనిచేస్తున్న సీహెచ్ నాగసతీష్‌ను తుని మున్సిపాల్టీకి, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఏపీ టిడ్కో డీఈఈ పి.రాజును పిఠాపురం మున్సిపాల్టీకి, కాకినాడ కార్పొరేషన్ ఎంఏఈ కె.కళ్యాణిని సామర్లకోట మున్సిపల్ ఏఈగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంఏఈ ఎం.రమేష్‌బాబును రాజమహేంద్రవరం కార్పొరేషన్‌గా బదిలీ చేశారు. కాకినాడ కార్పొరేషన్ ఎంఏఈగా వై.కమలహాసన్‌ను పిఠాపురం మున్సిపల్ ఎంఏఈగా, పిఠాపురం మున్సిపల్ ఎంఏఈ కె.రత్నావలీ కాకినాడ కార్పొరేషన్ ఎంఏఈగా, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎంఏఈగా పి.సూర్యప్రకాశరావును ఏలేశ్వరం నగర పంచాయతీకి బదిలీ చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీ ఎంఏఈ కుమారిరెడ్డి అనూషలక్ష్మిని మండపేట మున్సిపల్ ఏఈగా బదిలీ చేశారు. మండపేట మున్సిపల్ ఏఈగా పనిచేస్తున్న బి.ఆంజనేయులును రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎంఏఈగా బదిలీ చేశారు. అమలాపురం మున్సిపల్ ఏఈ కె.వెంకటేష్ (పర్యావరణం)ను జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీకి బదిలీ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ఎంఏఈ పీవీ సుధాకర్‌ను పెద్దాపురం మున్సిపల్ ఏఈగా, గుడివాడ మున్సిపల్ ఏఈ ఎస్‌కే రఫీని ఏలూరు మున్సిపల్ ఏఈగా, జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఏఈ పి.జ్వాలాదీప్తి మచిలీపట్నం మున్సిపల్ ఏఈగా, తణుకు మున్సిపల్ ఏఈ ఎండీ అహ్మద్ ఆలీషా గొల్లప్రోలు నగర పంచాయతీ ఎంఏఈగా, గొల్లప్రోలు నగర పంచాయతీ ఎంఏఈ ఎన్.ప్రభాకరరావు రామచంద్రపురం మున్సిపల్ ఏఈగా బదిలీ అయ్యారు. వీరు సత్వరం తమ ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ అయ్యి బదిలీ ఉత్తర్వుల మేరకు నూతన స్థానాల్లో బాధ్యతలు చేపట్టాలని ఈఎన్‌సీ ప్రభాకరరావు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖలో 61 మంది బదిలీలు

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జల్లాలో రెవెన్యూశాఖలో 61 మందిని బదిలీ చేశారు. కాజులూరు తహశీల్దార్‌గా జీఆర్ రాగూర్‌ను నియమించారు. ఈయన ప్రస్తుతం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో కెఆర్ఆర్‌సీ తహశీల్దార్‌గా ఉన్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో సూప రింటెండెంట్ ఏ.తాతారావును శంఖవరం తహశీల్దార్‌గా నియమించారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో తహశీల్దార్‌గా పని చేస్తున్న విద్యావతిని అంబేద్కర్ కోనసీమ జిల్లా బదిలీ చేశారు. కాకినాడ జిల్లాలో కోటనందూరు తహశీల్దార్ టీ.సుభాష్‌ను కోనసీమ జిల్లా బదిలీ చేశారు. కోనసీమ జిల్లాలో రామచంద్రపురం తహశీల్దార్ ఎం.సావిత్రిని అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ చేశారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో వీఆర్‌పురం తహశీల్దార్ సరస్వతిని, రంపచోడవరంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డీఏవో రమణిని కాకినాడ జిల్లాకు బదిలీ చేశారు. మొత్తం 61 మంది సాధారణ బదిలీల్లో బదిలీకాగా దీనిలో 7మంది తహశీల్దార్లు, 27 మంది డిప్యూటీ తహశీల్దార్లు, 14 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఏడుగులు ఆఫీస్ సబార్డినేట్‌లున్నారు.

మోతుగూడెంలో వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ సాదిక్

మోతుగూడెం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం ఆంధ్ర - ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా చత్తీస్‌ఘడ్‌లో వరుస ఎదురుకాల్పుల్లో జరగడం, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ బసవ రాజు అలియాస్ నంబాల కేశవరావుతో పాటు 27 మంది మావోయిస్టులు మృతిచెందడంతో ఈ నెల 10న భారత బంద్‌కు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మోతుగూడెం పోలీసులు అప్రమత్తమయ్యారు. స్థానిక ఎస్ఐ సాదిక్ ఆధ్వర్యంలో మోతుగూడెం ప్రధాన రహదారులు, పోలీస్ చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. మంగళవారం పోలీస్ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీ చేపట్టి అనుమానిత వ్యక్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వాహనాలు నిలిపి వాహన రికార్డులను పరిశీలించారు. వాహనాల్లో ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సివిల్ పోలీసులు ఏఎస్ఐ రాజేశ్వరరావు, ట్రైనింగ్ ఎస్ఐలు పోలీస శ్రీను, సీఆర్పీఎఫ్ ఏ/42 సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయితో ముగ్గురి అరెస్ట్

2.400 కిలోల స్వాధీనం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సుబ్బాయమ్మఘాట్ సమీపంలోని పామాయిల్‌తోటలో గంజాయితో ముగ్గురిని అరెస్టు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం టూటౌన్ ఎస్ఐ శ్యాంసుందర్, అర్బన్ డిప్యూటీ తహశీల్దార్, సిబ్బంతో కలిసి పామాయిల్‌తోటలో దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఆల్‌కట్ గార్డెన్స్ కొత్తపల్లి వారి వీధికి చెందిన కోనాల స్వరూప్ కుమార్ అలియాస్ స్వరూప్, అదేప్రాంతం తుమ్మవారి వీధికి చెందిన బచ్చుడేవిడ్ రాజు, రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు కోనేరు పేటకు చెందిన దూది త్రినేష్ పాడేరు నుంచి గంజాయి కొనుగోలు చేసుకుని రాజమహేంద్రవరం తెచ్చుకుని కొంత తాగారు. మిగిలిన దానిని పొట్లాలుగా కట్టి అమ్ముకోవడానికి సిద్ధం చేసుకున్నారు. దీంతో ఈ ముగ్గురుని పట్టుకుని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురు నేరచరిత్ర కలిగిన వారే అని, రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని పేర్కొన్నారు.

తరణి ఇండస్ట్రీస్‌లో అగ్ని ప్రమాదం

తాళ్లపూడి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ పరిధిలో గల తరణి ఇండస్ట్రీస్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి జగిగిన ఈ ప్రమాదానికి షాట్ సర్క్యూట్ కారణం అని సమాచారం. ఫ్యాక్టరీ గొడౌన్‌లో బేరియం క్లోరైడ్ స్టాక్ ఉండటంతో జరిగిన అగ్నిప్రమాదానికి మంటలు మరింత ఎక్కువగా ఎగిసిపడ్డాయి. ప్రాణ నష్టం ఏమీ జరుగలేదు. కొవ్వూరు ఫైర్ స్టేషన్ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్లు మంటలను అదుపులోకి తెస్తున్నాయి.

ఫ్యాక్టరీ గొడౌన్‌లో ఎగసిపడుతున్న మంటలు



రాజమహేంద్రవరం

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com



దేవీచౌక్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

నిరసన జ్వాలలు

» కదంతొక్కిన కూటమి మహిళలు
» అజాద్‌చౌక్ నుంచి దేవీచౌక్ వరకు మహిళల భారీ ర్యాలీ
» సాక్షి ప్రతుల దహనం

రాజమహేంద్రవరం సిటీ, జూన్10(ఆంధ్రజ్యోతి): రాజధాని మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ రాజమహేంద్రవరంలో కూటమి మహిళలు కధంతొక్కారు. తెలుగు మహిళా పార్లమెంట్ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఆజాద్‌చౌక్ నుంచి దేవీచౌక్ వరకు వందలాది మంది కూటమిమహిళలు సాక్షిచానల్, పేపరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీర్యాలీ చేశారు. అనంతరం సాక్షి ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా కూటమి మహిళా నేతలు మాలే, కోసూరి చండీప్రియ, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, హారికలు మాట్లాడారు. మహిళలను అనుచితంగా వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజుపైన కార్యక్రమం నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసరావుపైన, సాక్షి యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాక్షి చానల్‌లో కృష్ణంరాజు ఆ వ్యాఖ్యలు చేస్తున్న క్రమంలో యాంకర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, సాక్షి యాజమాన్యం కూడా ఈకార్యక్రమాన్ని ప్రసారం కాకుండా అడ్డుకోలేదని అన్నారు. అందుకే వీరందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి మహిళలు ద్వారా పార్వతిసుందరి, నాగలక్ష్మి, తుళ్లి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మీడియాను వెంటనే రద్దుచేయాలి

● రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరంరూరల్ జూన్ 10(ఆంధ్రజ్యోతి): మీడియా ముసుగులో అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్న సాక్షి మీడియాను వెంటనే రద్దుచేయాలని, రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో రూరల్ మండలం బొమ్మూరు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహంవద్ద నుంచి బాలాజీపేట సెంటరు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి లక్షల కోట్లు దాచుకొని సాక్షి మీడియాను, సోషల్ మాడియాను అడ్డం పెట్టుకొని తప్పుడు ప్రచారాలు చేశారని, దీంతో రాష్ట్రం చిన్నాభిన్నమైపోయిందన్నారు. మూడురాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండాపోయిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో అమరావతి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఇవన్నీచూసి ఓర్వలేక జగన్ అమరావతిపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. ఇటీవల సాక్షి చానల్‌లో కొమ్మినేని శ్రీనివాసరావు లైవ్ షోలో విశ్లేషకుడు కృష్ణంరాజు అమరావతి రాజధాని గురించి మా ట్లాడడం దిగజారుడు చర్య అని, వీరిని అరెస్టు చేయడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్యేటి శివసత్య ప్రసాద్, గోరంట్ల రవిరామ్ కిరణ్, మజ్జి పద్మ, వెలుగుబంటి రఘురామ్, గంగిన హనుమంతరా వు, దండమూడి ప్రమీల, ఆకుల శ్రీధర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొమ్మినేని, కృష్ణంరాజు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు

136 వితంతు పింఛన్లు మంజూరు

బిక్కవోలు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలానికి నూతనంగా 136మంది వితంతువులకు పింఛన్లు మంజూరయ్యాయని బిక్కవోలు ఎంపీడీవో వి.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఇటీవల పింఛను పొందుతూ మరణించిన వారి భార్యలకు ఈ పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వీటిని ఈనెల 12న ఆయా గ్రామపంచాయతీల్లో కూటమి నేతల ఆధ్వర్యంలో అధికారులు పంపిణీ చేస్తారన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డులకు చేయూత

రాజమహేంద్రవరంసిటీ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డులకు చేయూతగా రూ.లక్షా56వేల 200 చెక్కు, రూ.లక్షా 59వేల 40 చెక్కులను జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ అందజేశారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు భాస్కరరావు, జయలలితలకు చేయూతగా హోంగార్డు సిబ్బంది ఒకరోజు జీతాన్ని, అలవెన్స్‌లను చెక్కులుగా ఇద్దరికి అందించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన లేదా ఉద్యోగ విరమణచేసిన హోంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హోంగార్డుల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక్కరోజు డ్యూటీ అలవెన్స్ మొత్తాన్ని పోగుచేసి వారి కుటుంబాలకు చేయూతగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్)ఎల్ చెంచురెడ్డి, హోంగార్డు డీఎస్పీ కెఎస్ఎస్ శ్రీనివాస్, ఆర్ఐ పి.వెంకటఅప్పారావు, పోలీస్ కుటుంబసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు విద్యార్థులందరికీ కిట్లు పంపిణీ చేయాలి

బిక్కవోలు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పాఠశాలలు తెరచిన రోజునే (జూన్ 12) విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను అందజేయాలని ఎంఈవో 2 కె.పూర్ణచంద్రరావు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని 30 ప్రాథమిక, ఒక ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలకు ఈ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 3271 మంది విద్యార్థులున్నారని వీరికి పాఠ్యపుస్తకాలు, షూలు, సాక్సులు, బ్యాగ్‌లు, డిక్షనరీలు, బెల్ట్‌లు అందిస్తున్నామన్నారు. యూనిఫారమ్ రావాల్సివుందని వచ్చిన వెంటనే అందజేస్తామన్నారు.

పాస్టర్ రతన్‌రాజు సేవలు అభినందనీయం

కడియం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పాస్టర్ రతన్‌రాజు సేవలు అభినందనీయమని ఎంఆర్‌పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి నానిలు తెలిపారు. చైతన్యనగర్ ఇమ్మానియేలు వ్యాధిగ్రస్థుల సంరక్షణ కేంద్రంలో మంగళవారం దామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డా. డి.రతన్‌రాజు తమ తండ్రి అర్లపరాజు పేరిట సేవా కార్యక్రమాలను తలపెట్టారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి, మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి నాని చేతుల మీదుగా వంద మంది పేదలకు దుస్తులు అందజేసి భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రతన్‌రాజు సేవలను వారు అభినందించారు.

మోటార్లపై సాగుచేసే రైతులకు నీటి తీరువా పన్ను రద్దు చేయాలి

కడియం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూములు ఉన్న రైతుల నుంచి ప్రభుత్వం నీటితీరువా పన్ను వసూలు చేయడం దారుణమని కడియం మండల వైసీపీ అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల స్టాలిన్ అన్నారు. మూడేళ్ల నుంచి 2022-2024 పన్ను కూటమిప్రభుత్వం రైతుల నుంచి వసూలు చేస్తుందన్నారు. ఎకరాకు తొలకరికి రూ.200, దాళ్వాకి రూ.150 మొత్తం రూ.350 వసూలు చేస్తుందని ఇలా మూడేళ్లకుగాను రూ.1,050 వసూలు చేయడాన్ని ఆపాలని అధికారులను కోరారు. రైతులకు ఏ విధమైన నీటి పారుదల సౌకర్యాలు కల్పించకుండా నీటి తీరువా పన్ను వసూలుచేయడం ఆపాలని లేకుంటే రైతుల తరుపున పోరాటం చేస్తామన్నారు.

ట్రెజరీ కార్యాలయంలో ఫారం- 16 తీసుకోవాలి

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభు త్వ పింఛనుదారులు ట్రెజరీ కార్యాలయంలో ఫా రం-16 తీసుకోవాలని ఆ పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు ఎం.రామచంద్రరావు తెలిపారు. 2024- 25 ఆర్థికసంవత్సరానికి సంబంధించి ట్రెజరీలో అందుబాటులో ఉన్నాయని, ట్యాక్స్ పడినవారు వారి పాన్‌కార్డు తీసుకునివెళ్లి అందజేయాలన్నారు.

ఎస్సీ కమిషన్‌కు వచ్చే అర్జీలు తక్షణం పరిష్కరించాలి

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ కమిషన్‌కు వచ్చే అర్జీలు తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ఆదేశించారు. మంగళవారం కొవ్వూరు డివిజన్ స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జవహర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రోడ్డు సేఫ్టీ, గోదావరి నదికి రాబోయే వరదలపై చర్చించారు. ఆర్డీవో రాణీసుస్మిత, డిఎస్పీ జి. దేవకుమార్, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, సీఐలు కె. విజయ్‌బాబు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

పెరవలి, జూన్10(ఆంధ్రజ్యోతి): ఖండవల్లి సెక్టార్ పరిధిలోని ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టల వేమవరం పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం బాల్య వివాహాలు చేస్తే వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు.

13న మెగా జాబ్ మేళా

అనపర్తి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13వ తేదీన అనపర్తిలోని సాయి మాదవి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఏపి స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేళాలో అపోలో ఫార్మాసిస్ లిమిటెడ్, మెడ్‌ప్లస్ ఫార్మాసిస్, ఎస్‌బిఐ పేమెంట్స్, ముత్తూట్ ఫైనాన్స్, పేటీఎం, ఎల్ఐసీ ఆఫ్ ఇండియా, ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ వంటి 13 కంపెనీలు పాల్గొంటాయని నిరుద్యోగ యువతీయువకులు ఈ మేళాలో పాల్గొని అర్హతను బట్టి ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రంగంపేట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బుధవారం మధ్యాహ్నం 2.30కు మండలంలో గల బాలవరం, జి.దొంతమూరు, ముకుందవరం, సుభద్రంపేట, దొడ్డిగుంట, రంగంపేట గ్రామాల్లో అన పర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని, మండల కూటమినాయకులు, అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో సాయిబాబు తెలిపారు.

టీబీపై అవగాహన కార్యక్రమం

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రరం అర్బన్ పీహెచ్‌సీ పరిధిలోని మేదరపేటలో మంగళవారం టీబీ అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ సూపర్‌వైజర్ కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ నిర్మూలనకు పాటుపడదాం అని అన్నారు. జ్వరం రావడం, దగ్గినపుడు కళ్లెతోపాటు రక్తం పడడం, ఛాతిలో నెప్పి, బరువు తగ్గడం, ఇతర భాగాల్లో వాపు, కణితులు వంటి వాటిలో ఏ ఒక్క దానిలోనైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబీహెచ్‌వీ శైలజ, ఏఎన్ఎంలు నిర్మల, భవాని పాల్గొన్నారు.

పంటకు కావలసిన పోషకాల ప్రాధాన్యం తెలుసుకోవాలి

దివాన్‌చెరువు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పంటలకు కావలసిన ముఖ్యపోషకాలు నత్రజని, భాస్వరం, పొటాషియం అని రంపచోడవరం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధాకరరావు అన్నారు. మొక్కల శరీర ధర్మప్రక్రియలకు అవే ఆధారం అని చెప్పారు. దివాన్‌చెరువులోని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రంలో జరుగుతున్న తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో పనిచేసే వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల డీలర్లు సర్టిఫికెట్ కోర్సు శిక్షణలో భాగంగా రెండవరోజు మంగళవారం పంటకు కావలసిన స్థూల సూక్ష్మపోషకాలు ప్రాధాన్యం అనే అంశంపై పలువురు ప్రసంగించారు. పంటలలో ఎరువులు, వాటిలోని మూలకాల ధర్మాల గురించి సుధాకరరావు తెలిపారు. పోషకాలు లోపిస్తే పంటకు జరిగే నష్టాన్ని సోదాహరణంగా వివరించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు, శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ ఏడీఏగా శ్రీనివాసరావు

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు వ్యవసాయశాఖ ఏడీఏగా సీహెచ్ శ్రీనివాసరావు నియమితులయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు కొవ్వూరు ఏడీఏగా పనిచేసిన పి. చంద్రశేఖర్ బదిలీపై నిడదవోలు వెళ్లారు. ఆయన స్థానంలో భీమవరం నుంచి ఈయన రానున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జేఏవోగా పనిచేస్తున్న ఎంవీ పద్మావతి, జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి. శ్రీనివాస్ నిడదవోలుకి బదిలీ అయ్యారు.

ఉండ్రాజవరంలో మలేరియా మాసోత్సవ ర్యాలీ

ఉండ్రాజవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరంలోని మలేరియా మాసోత్సవం సందర్భంగా మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ ఏరియాలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ప్రజాభిప్రాయంతోనే నూతన ఇసుక ర్యాంపులు



నూతన ఇసుక ర్యాంపులపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న అధికారులు

సీతానగరం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రజాభిప్రాయంతోనే ఇసుక ర్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మైన్స్ ఏడీ ఫణిభూషణరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శంకరరావు, హౌసింగ్‌బోర్డు డీడీ భాస్కరరావు, తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సీతానగరం గ్రామ పంచాయ తీలో నూతన ఇసుక ర్యాంపుకు ప్రజాభిప్రాయ సేకరణసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతానగరం బ్లాక్ 1 పరిధిలోని రెవెన్యూ లంక భూముల్లో 4.568 హె క్టార్ల విస్తీర్ణంలో ఏడాదికి 1,14,225 క్యూబిక్ మీటర్లు ఇసుకను తవ్వేందుకు అనుమతి కోరారని పర్యావరణంపై దీని ప్రభావం గురించి స్థానిక ప్రజలు రైతులు ఇతర భాగస్వాముల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలు స్వీకరించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఇసుక తవ్వకాలు జరపడం జరుగుతుందని గోదావరి పరివాహక ప్రాంతంలో తవ్విన ఇసుకను సీతానగరం ర్యాంపు నుంచి రవాణా చేస్తామన్నారు. అనుమతులు కోరుతున్నారని, దీనిపై ప్రజల అభిప్రాయాలను తెలియజేయా లన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ ఇసుక వాహనాలు అత్యంత వేగంగా నడుపుతున్నారని, రోడ్లపై ఇసుక పడడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నదీగర్భంలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువగా లోతు తవ్వుతున్నారని ఇటువంటి నియమాలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు. పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



45వడివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరంసిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో రూ.50లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు శంకుస్థాపన చేశారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎంఎస్ఆర్ లేఅవుట్, ఇంది రానగర్‌లలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నగరంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. 45వ డివిజన్‌లో ఎక్కువగా బలహీనవర్గాల వారు నివాసం ఉంటారని అటువంటి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితేనే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. నగరశివారు ప్రాంతమైన క్వారీ ఏరియాలో ఎక్కువగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఏడాదిలో తాము సుమారు 250 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడమన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో అవసరమైనచోట అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. రాజమండ్రి చరిత్రలో నిలిచిపోయేవిధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, టీడీపీ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయ్యల రమణ, కాంట్రాక్టర్ కుందుల సతీష్, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎంపీలకు అవగాహన సదస్సు



వైద్య నిపుణులను సత్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంకల్చరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అత్యవసర సమయంలో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు, వ్యాధులను గుర్తించడంలోను, ప్రాథమిక వైద్యం అందించడంలోను, ఎంతో ప్రముఖపాత్ర వహిస్తున్నారని ప్రముఖ వైద్యనిపుణుడు డాక్టర్ బలభద్ర వెంకటరాజు అన్నారు. మంగళవారం రాజమండ్రి పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డాక్టర్ రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధుల గురించి అవలంభిస్తున్న నూతన వైద్య విధానాల గురించి, కాలేయ వ్యాధుల గురించి వివరించారు. డాక్టర్ ఎస్‌వినోద్‌కుమార్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత గుండె సంబంధిత రుగ్మతలకు గురవడానికి కారణం వ్యాయామం లేకపోవడం, నేటి ఆహారపు అలవాట్లేనని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, బళ్ళా శ్రీనివాసరావు, పి.దేవానందం పాల్గొన్నారు. అనంతరం వైద్య నిపుణలను సభ్యులు సత్కరించారు.

వేమగిరిగట్టు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే గోరంట్ల

● గ్రామంలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్



వేమగిరిగట్టు ప్రాంతంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవానీతో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్

కడియం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కడియం మండలం వేమగిరిగట్టు ప్రాంతంలో మంగళవారం రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్ పర్యటించారు. వేమగిరి గట్టుకు చెందిన జనసేన నాయకుడు, రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగా వినోద్ తమ ప్రాంతంలో డ్రైనేజీతోపాటు పలు సమస్యలు ఉన్నాయని, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయచౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల స్వయంగా సందర్శించి సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని కార్యదర్శి రూప్‌చంద్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవానీలను ఆదేశించారు. ఇదిలావుండగా వేమగిరిగట్టును సందర్శించిన మునిసిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జనసేన నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ జంగావినోద్‌కు, ప్రాంత ప్రజలకు భరోసా ఇచ్చారు. తొర్లపాటి రవీంద్ర, బండి చిన్ని, దినేష్, గణేష్, శ్రీరామ్, శంకర్, జయశేఖర్ ఉన్నారు.

ప్రమాదాలు నివారించేందుకు బోర్డులు ఏర్పాటు

రాజమహేంద్రవరంరూరల్, జూన్10(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంరూరల్ మండలం వెంకటనగరం గ్రామం తిరుమల కాలేజీ సమీపంలో ఉన్న రహదారి మలుపుల వద్ద జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించేందుకు ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్ నెమ్మదిగా వెళ్లవలెను అనే సూచికలతో కూడిన రేడియం స్టిక్కర్ హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయించారు. ఇటీవల ప్రమాదాలు పెరిగిన నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలించి ఆర్డీవో కృష్ణనాయక్ వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ వారి ద్వారా హెచ్చరికల బోర్డులు పెట్టించారు.



ప్రమాద భరితంగా ఉన్నప్రాంతంలో రేడియం స్టిక్కర్ బోర్డులు పెట్టిస్తున్న ఆర్‌డీవో కృష్ణనాయక్

ప్రమాదాలు జరుగుతున్నా స్పందించరా !

● కాతేరు రోడ్డులో ఇసుకలో జారిపడ్డ బైక్

రాజమహేంద్రవరంరూరల్ జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఇసుక లారీలు జోరుతో కాతేరు మల్లయ్యపేట ప్రాంతాలలో ప్రధాన రహదారి ఇసుకదారిగా మారిపోయి ప్రమాదభరితంగా మారిపోయిందని ఆంధ్రజ్యోతి ఇప్పటికే ఈనెల 9న కథనం ప్రచురించింది. ఈ ప్రాంతంలో కాతేరు ఇసుక ర్యాంప్‌ల నుంచి వచ్చే ఇసుకలోడు లారీలతో ఇసుక రోడ్డుపైకి చేరి పర్రలా మారిపోయిందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్న 24గంటలు గడువక ముందు కాతేరు పాత బరోడా బ్యాంక్ సెంటర్‌లో బైక్‌లు తారురోడ్డుపై ఇసుక పర్రలో జారిపడ్డాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో అటుగా ఇసుక లారీలు రాలేదు. దీంతో కిందపడ్డవారు అతిస్వల్పగాయాలు అయ్యాయి. వారు హెల్మెట్ పెట్టుకోవడంతో క్షేమంగా ఉన్నారు. ఇప్పటికైనా ఈ రహదారిలో ఇసుక లారీల జోరును పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉంది.



ఇసుకలో జారి పడిపోయిన వాహనదారుడు



నందమూరి బస్‌షెల్టర్‌ను పునః ప్రారంభిస్తున్న ఆదిరెడ్డి వాసు

సినీ, రాజకీయ రంగాలలో

ప్రజలకు చేరువైన బాలయ్య

● బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



రామవరంలో కేక్ కట్ చేస్తున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



వృద్ధులకు చీరలు పంచుతున్నగన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సినీమారంగంలో తిరుగులేని హీరోగా ప్రేక్షకులను అలరించిన నందమూరి బాలకృష్ణ రాజకీ య, సేవా రంగాలలో తనదైన శైలిలో ముందుకు సాగుతూ ప్రజలకు చేరువయ్యారని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మంగళవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో భవానీ చారిటబుల్ ట్రస్ట్ నిధులతో పునర్ నిర్మాణంచేసిన నందమూరి బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశినవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధాలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈసం దర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మాజీ గు డా చైర్మన్, టీడీపీ సీనియర్ నేత గన్నికృష్ణ సూచనలమేరకు టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో ఈబస్‌షెల్టర్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. విలక్షణమైన పాత్రలలో నటించిన బాలకృష్ణ ప్రేక్షకులను మెప్పించారని అన్నారు. అదేవిధంగా బసవ తారకం క్యాన్సర్ ట్రస్ట్ ఆసుపత్రి ద్వారా అనేకమందికి సేవలు అందిం చారని చెప్పారు. బాలయ్యబాబు అఖండ-2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోందని, ఈ టీజన్ శాంపిల్ చూపించారని ఇదిపెద్ద హిట్ అవుతుందని అన్నారు.

విలక్షణ వ్యక్తిత్వం బాలకృష్ణ సొంతం : గన్నికృష్ణ


విలక్షణ వ్యక్తితం సేవాభావం కలిగివుంటం, సినీరాజకీయ రంగాల్లో మకుటంలేని మహారాజుగా వెలుగొందడం నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ అన్నా రు. హిందూపురం ఎమ్మెల్యే యువరత్న నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజును పురస్కరించుకు ని మంగళవారం నందమూరి వంశాభిమానులు సంఘం అధ్యక్షుడు గొర్రెల రమణ, బిక్కిన సాంబ ఆధ్వర్యంలో శ్రీరామనగర్‌లో గన్నికృష్ణ నివాసం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. అభిమానుల మధ్య గన్నికృష్ణ కేక్ కట్‌చేశారు. పేదవృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక వార్డుకు చెందిన షేక్‌దావుద్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆ కుటుంబానికి నెలకు సరిపడ్డా నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గన్నికృష్ణ అల్లుడు ఎస్ఆర్ఐ చంద్రు సతీష్ మాట్లాడుతూ బాలయ్యబాబు సినిమాలోనే కాదు నిజజీవితంలో కూడా హీరో అన్నారు. ఎంసెట్‌లో 13వ ర్యాంక్ సాధించిన బాలయ్య అభిమాని కుమా రుడు పవన్ తనయ్‌ను గన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీనివాస్, వారాధి హనుమంతరావు, కోరుమిల్లి విజయశేఖర్, జక్కంపూడి అర్జున్, సూరంపూడి శ్రీహరి, రామినేని మస్తాన్‌చౌదరి, ఎస్ఎ కరీం, బెజవాడ వెంకటస్వామి, పిన్నింటి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అనపర్తిలో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

అనపర్తి: హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను మంగళవా ర ం అ నపర్తి మండలంలో అభిమానులు అట్టహాసంగా నిర్వహించారు. అనపర్తి మండలం రామవరంలో బాలకృష్ణ అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు, తేనెల శ్రీనివాస్,వెంకటరామారెడ్డి, కర్రి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

రాజానగరం: హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను నందమూరి యువసేన ఆధ్వర్యంలో సూర్యారావుపేటలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్‌చేశారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 11 జూన్ 2025 | 5





రాజమహేంద్రవరంలో సాక్షి ప్రతుల దహనం

అపర కాళికలై!

తూర్పున మహిళాగ్రహం




బొమ్మూరులో తెలుగు మహిళల నిరసన | కొవ్వూరులో భారీ ఎత్తున తెలుగు మహిళల నిరసన ర్యాలీ



రాజానగరంలో సాక్షి జిల్లా యూనిట్ ఎదుట ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన


రాజమహేంద్రవరంలో దేవీచౌక్ వద్ద సాక్షి ప్రతుల దహనం

మహిళలు అపర కాళికలైపోయారు.. అమరావతి రాజధాని.. మహిళలపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డెక్కారు.. వందలాదిగా స్వచ్ఛందంగా నిరసనకు దిగారు.. సాక్షి ప్రతులను దహనం చేశారు.. సాక్షి పత్రిక, న్యూస్ ఛానల్‌ను బ్యాన్ చేయాలని నినాదాలు చేశారు.. రాజానగరంలో ఉన్న సాక్షి తూర్పుగోదావరి జిల్లా యూనిట్ కార్యాలయాన్ని తెలుగు మహిళలు ముట్టడించారు.. గోడపై సాక్షి అనే రెండు అక్షరాలు చూసి సంయమనం కోల్పోయారు.. చేతులు తెగుతున్నా పీకిపడేశారు.. అనపర్తి, రాజానగరం ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ మద్దతుగా నిలిచారు. రాజమహేంద్రవరంలో అజాద్ చౌక్ నుంచి దేవీచౌక్ వరకూ భారీ ర్యాలీ చేసి సాక్షి ప్రతులను దహనం చేశారు.. రాజమండ్రి రూరల్ బొమ్మూరులోనూ ర్యాలీ సాగింది.. కొవ్వూరులో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.. నిడదవోలులోనూ ర్యాలీ సాగింది. మహిళలు సాక్షి డౌన్‌డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.





పాలన.. పండగ!

ఏడాది కూటమి ప్రభుత్వంలో ఎన్నెన్నో అద్భుతాలు

దందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వ ంసానికి గురైన జిల్లాను మళ్లీ నిలబెట్టాలని... అభివృద్ధిలో పరుగులు తీయించాలని.. సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 12వ తేదీకి ఏడాది అవుతోంది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన ఎలా సాగిందనే దానిపై ప్రత్యేక కథనం..

- (కాకినాడ/రాజమహేంద్రవరం,ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి.. ప్రజలు మెచ్చేటట్టు ఉండాలి.. భయపడేటట్టు కాదు..గత ప్రభుత్వంలో నోరెత్తితే ఏం జరుగుతుందో అనే భయం సాధారణ ప్రజానీకం నుంచి ఉద్యోగుల వరకూ ఉండేది.. నాటి ఐదేళ్ల నియంత పాలన సాగిందని ప్రజలు తమ ఓటు ద్వారా చెప్పకనే చెప్పారు.. గోదావరి జిల్లాలో ఫ్యాన్‌కు రెక్కలు లేకుండా చేసేశారు. కూటమికి పట్టం కట్టారు.. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఆశించినట్టుగానే ఉందనేది ఓటరు అభిప్రాయం.. ఎందుకంటే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ముందడుగు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల రహదారుల నరకానికి స్వస్తి చెప్పింది..అవ్వా తాతలకు ఆర్థిక భరోసా నిస్తూ పింఛన్ల పెంపు..రీసర్వే చిక్కులపై ప్రత్యేక దృష్టి.. మహిళామణులకు ఉచిత సిలిండర్లు.. రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం.. పేద లకు కడుపు నిండా భోజనం.. భవన నిర్మాణ దారు లకు ఉచిత ఇసుక.. మత్స్య కారులకు భరోసా.. విద్యార్థులకు కిట్లు.. ప్రసవా నంతరం బేబీ కిట్లు.. జీవనాడి పోలవరం ప్రాజెక్టు చకచక..ఇలా ఒకటేంటి ఒకపక్క అభివృద్ధి మరో పక్క సంక్షే మమే అజెండాగా సీఎం చంద్రబాబు ఏడాది పాలన సుపరిపాలన దిశగా అడుగులు వేసింది.

రేషన్ మాఫియాపై ఉక్కుపాదం..

వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా వందలకోట్ల రేషన్ బియ్యం మాఫియా నడి చింది.ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో నాటి కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేల కోట్లు గడించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్ అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించినట్టు సమాచా రం. కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో ఈ స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో రేషన్ మాఫియాపై ప్రభుత్వం సిట్‌ను నియమించింది. మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టు బడిన 13 కేసులపై విచారణకు ఆదేశించడంతో రేషన్ మాఫియా వణికిపోయింది.



వచ్చిన వెంటనే.. దారి..చూపారు

వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు రహదా రులపై ప్రత్యక్ష నరకం చూశారు. ప్రతిపక్ష హో దాలో సమస్యలపై పోరాడిన కూటమి అధికారంలోకి రాగానే రహదారులపై గుం తలు పూడ్చడాన్ని ప్రాధాన్య ప్రాజెక్టుగా చేప ట్టింది. ఈ ఏడాది సంక్రాంతి నాటికి ఎక్కడా రహదారులపై గుంతలు ఉండకూడదన్న సీఎం చంద్రబాబు ఆదే శాలతో జిల్లాలో సుమారు 400 కిలోమీటర్ల మేర గుంతలన్నీ పూడ్చారు. ఒకప్పుడు రాజానగరం- కాకినాడ ఏడీబీ రోడ్డు, వేమగిరి-సామర్లకోట రహదారులపై ప్రయా ణించాలంటే నరకం. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ చొరవతో ఈ రహదా రులన్నీ అద్దాలను తలపిస్తున్నాయి. కాకినాడ- రాజ మహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివృద్ధికి రూ.160 కోట్ల వరకు వ్యయం కానుంది.

పేదలకు పండగే...



సీఎం చంద్రబాబు గద్దెనెక్కిన తర్వాత పింఛన్‌ను రూ.4వేలు చేశారు. తొలి నెల జూలై మాత్రం పాత ఏరి యర్స్ రూ.3 వేలు కలిపి రూ.7 వేలు చొప్పున అందించారు. జిల్లాలో 2.35 లక్షల మంది పింఛన్ దారులు ఒకటో తేదీనే నెలకు రూ.102 కోట్లు అందుకుంటున్నారు. మరో పక్క గత వైసీపీ ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకున్నాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో మూడు, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కొక్కటి చొప్పున తెరుచు కున్నాయి. అనపర్తి నియోజక వర్గ కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు.

గ్యాస్ కాదని తేల్చేశారు!

మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్న హామీ మేరకు సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 13 లక్షల గ్యా స్ కనెక్షన్లు ఉన్నాయి.తొలి విడత ఉచిత సిలిం డర్ కింద ఉమ్మడి జిల్లాలో 11.52 లక్షల మంది ఈ సదుపాయం వినియోగించుకోగా వీరికి రూ.95 కోట్లు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. రెండో ఉచిత సిలిండర్ ఇప్పటికే 6.70 లక్షల మంది తీసుకున్నారు.డబ్బులు జమవుతున్నాయి.

డీఎస్సీ నిర్వహణ..

నిరుద్యోగులకు ప్రభుత్వం వరం ప్రకటిం చిం ది.జగన్ ప్రభుత్వంలో నోటిఫికేషన్‌కు నోచుకోని డీఎస్సీని కూటమి అమలు చేసింది. గతేడాది ఏప్రిల్ 22న చంద్రబాబు జగ్గంపేట ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు డీఎస్సీపై తొలి సంతకం చేసే పెన్ను ఇదేనంటూ హెలీ ప్యాడ్ వద్ద ఓ యువతి ఇచ్చిన పెన్నును ప్రజ లకు చూపించారు.దానికి తగ్గట్టుగా ఉమ్మడి జి ల్లాలో 1,278 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫి కేషన్ వేసి పరీక్ష కూడా నిర్వహించారు.

- సుపరిపాలన దిశగా అడుగులు
- అద్దంలా మారిన రహదారులు
- పింఛన్ల పెంపు..1నే అందజేత
- ఉచిత సిలిండర్ల హామీ అమలు
- తెరుచుకున్న అన్న క్యాంటీన్లు
- గృహ నిర్మాణాలకు ఇసుక ఫ్రీ

నేడు నాణ్యమైన సరుకు..

వైసీపీ ఐదేళ్లలో మందుబాబులు నరకం చూ శా రు.అప్పట్లో మందు బాబులకు ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో నాసిరకం మద్యం అంటగట్టి అప్పటి ప్రభుత్వ పెద్దలు వేలకోట్లు సంపాదిం చారు.కూటమి ప్రభుత్వం రాగానే మద్యం మాఫి యాకు చెక్ పెట్టింది.ప్రైవేటు దుకాణాలకు అను మతిచ్చి నాణ్యమైన మద్యాన్ని తెచ్చింది.



గృహ'యోగమే'

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది.పేదల ఇళ్లస్థలాలకు అనువు కాని ప్రాంతాలను ఎంపిక చేసి ఇబ్బందులకు గురిచేసింది.కూటమి వచ్చాక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 32 వేల మంది పేదల దరఖాస్తు చేసుకున్నారు. పేదలు ఇల్లు కట్టుకుంటే ఉచితంగా ఇసుక అందిస్తున్నారు.



చంద్రోదయం!

ఎన్నికల ముందు ప్రధాన అడుగులన్నీ ఇక్కడి నుంచే

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

2024 జూన్ 12.. ఉదయం 11.27 గంటలు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి.. వైసీపీ అస్తవ్యస్తం, అంధకారం చేసిన రాష్ట్రంలో తన అనుభవంతో వెలుగులు నింపడానికి అధి కార పగ్గాలు చేపట్టిన ఘడియలు. రాష్ట్రంలో నవశకం..జనం కళ్లలో ఆనందం పునః ప్రారం భమైన రోజు.. చెడు తాత్కాలికంగా విర్ర వీగవచ్చు గానీ అంతిమంగా మంచిదే పైచేయి అని మరోసారి చరిత్రలో నిలిచిన సాక్ష్యం. ఐదేళ్ల నరకం నుంచి రాష్ట్రం బయటపడే దిశగా 'చం ద్రోదయాని'కి అంకురార్పణ మన 'తూర్పు'లోనే జరగడం ఉమ్మడి తూర్పు ప్రజ లకు గర్వకారణం. దుష్టపాలనను అంత మొం దించడానికి పడిన ప్రతి అడుగునకు రాజమ హేంద్రవరం వేదికైంది. రాష్ట్ర చరిత్రను తిరగరా సిన అదృష్టం గోదావరి తీరం కీర్తి సిగలో మరో కలికితురాయిగా చేరింది.పడి లేచిన 'చంద్రా'నికి.. తోడున్న 'పవనా'నికి ఊతమై నిలిచింది.

ముహూర్తం..మహానాడు

రాష్ట్రంలోని అసురపాలన అంతం కావడానికి మహానాడు రోజునే ముహూర్తం రాట పడిం ది.రాజమహేంద్రవరంలో 2023 మే నెల 27, 28న జరిగిన మహానాడు విజయవంత మైంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఆరు ప్రధాన హామీలను ప్రజలతో చంద్రన్న పం చుకున్నారు. మహిళలపై వరాల జల్లు కురి పించారు.ఆనాటి నుంచీ వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది. అరచేతితో చంద్రో దయాన్ని ఆపలేమనే నిజాన్ని మరిచి.. చివరికి చంద్రబాబును జైలుకు పంపించా రు. 'ప్రజలతో నేను.. నాతో ప్రజలు' అని గట్టిగా నమ్మే చంద్రబాబు జనం కోసం ఇబ్బ ందులను తట్టుకున్నారు. 2023 సెప్టెంబరు 14న చంద్రబాబును ములాఖత్‌లో కలిసి బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ 'టీడీపీ-జనసేన' కలిసి నడుస్తాయని ప్రకటించారు.

పొత్తు పొడిచిన తర్వాత..

2023 అక్టోబరు 24 మూడో శుభపరి ణామా నికి గోదావరి తీరం వేదికైంది. రాష్ట్ర ప్రజల భవిత మళ్లీ గాడిలో పడే దిశగా రాజ కీ యంగా అత్యంత కీలకమైన సభ జరిగింది. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమిటీ(జేఏసీ) సమావేశం ఇక్కడే నిర్వహిం చారు.ఆ సమావేశం సూపర్ సక్సెస్ అయ్యిం ది. న్యాయం కోరుతూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'సత్యమేవ జయతే' సభ నిర్వ హించారు.ఆ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు అండగా నిలిచారు. అప్పు డు కూడా వైసీపీ నాయకుల వెకిలి చేష్టలకు అడ్డు లేకుండా పోయింది.

- మహానాడులోనే మినీ మేనిఫెస్టో
- 51 రోజులు జైలులోనే బాబు
- సెంట్రల్ జైలులో పొత్తు పొడుపు
- బాబుతో ములాఖత్.. పవన్ ప్రకటన
- భువనేశ్వరి సత్యమేవ జయతే
- రాజమండ్రిలోనే జేఏసీ తొలి భేటీ
- ఊతంగా నిలిచిన జిల్లావాసులు

నిరంతర శ్రామికుడి కోసం

ఒక్క చాన్స్ అని గద్దెనెక్కి సాగించిన నియంతపాలన అంతానికి జనం ఎదురు చూస్తున్న తరుణంలో చంద్రబాబును జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపింది. ఆ సమయంలో జగన్ పైశాచిక ఆనందం చిందులు వేసినా.. జనంలో మాత్రం ఆగ్రహం పెల్లుబి కింది. మహానాడు విజయం, టీడీపీతో పొత్తును పవన్ ప్రకటించడం, జేఏసీ భేటీ సక్సెస్.. ఇలా రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నిండడానికి మంచి శకునాలే కనిపించినా నిరం తర శ్రామికుడి రాక కోసం జనం ఎదురు చూశారు. జైలు నుంచి విడుదలై వచ్చే ఘడియ కోసం అభిమానులు రోజులు లెక్క పెట్టుకున్నారు. 53 రోజుల అక్రమ కారాగార వాసం నుంచి మళ్లీ జనాల్లోకి వచ్చిన చంద్ర బాబు విజయవాడ వెళ్లే వరకూ కూడా అడు గడుగునా జనం నీరాజనం పట్టారు. ఆయన జైలు నుంచి సాయంత్రం విడుదలైతే విజయ వాడ చేరేసరికి మరుసటి రోజు తెల్లవారు జా ము అయిందంటే..ఆయనపై జనానికి ఉన్న నమ్మకానికి అంతకంటే రుజువేం కావాలి.

మళ్లీ పుష్కరాలకు ఆయనే..

గత పుష్కరాలకు చంద్రబాబు ఏకంగా 12 రోజులు ముఖ్యమంత్రి హోదాలో రాజమ హేంద్ర వరంలోనే బస చేశారు. కేబినెట్ సమా వేశం సైతం ఇక్కడే నిర్వహించారు. గోదావరి ఘాట్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చా రు. దేశంలోనే పెద్దదైనా కోటిలింగాల ఘా ట్‌ను అప్పుడు నిర్మించుకున్నాం. ఆయనే స్వ యంగా లోటు పాట్లను తెలుసుకుని తక్షణ పరి ష్కారం చూపిస్తూ పుష్కరాలను ఔరా అని పించారు. బ్రిటిష్ వాళ్లు నాలుక తిరగక చారిత్రక నగ రానికి మార్చేసిన పేరును మళ్లీ తీసుకొచ్చారు. రాజమండ్రి పేరును రాజమహేంద్రవరంగా మార్పు చేస్తూ ఇక్కడే చంద్రబాబు ప్రకటన చేశారు. 2027లో మళ్లీ ఆయన చేతి తోనే పుష్కరాల క్రతువును గోదారమ్మ నిర్వ హించుకోనుంది. ఈ సారి మరింత ఘనంగా చేయాలనే తలంపుతో సీఎం చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు.

18న నన్నయ వర్శిటీలో మెగా యోగాంధ్ర

దివాన్‌చెరువు, జూన్10(ఆంధ్రజ్యోతి):ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 18 న మెగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తు న్నామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు అను బంధకళాశాలలు దీనిలో భాగస్వామ్యమై విజ యవంతం చేయాలని కోరారు. విశ్వవిద్యాల యంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికార్లుతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్ర మం నిర్వహిస్తుందన్నారు. నన్నయ విశ్వవి ద్యాలయంలో 18న నిర్వహిస్తున్న మెగా యో గాంధ్ర కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకు లు , విద్యార్థులు భాగస్వాములు కావాలని కో రారు. ఎన్.ఎస్.ఎస్. పీవోలు కళాశాలల యా జమాన్యాలు యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యే క శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులందరూ యోగాంధ్ర పోర్టల్‌లో నమోదు చేయించుకునే విధంగా అధ్యాపకులు పనిచేయాలన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా అన్ని కళాశాలల ప్రాంగణా లలోనూ యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా ని ర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎ స్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీ గొడౌన్‌లో మంటలు



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట శివారులో ఉన్న తరణి కెమికల్ ఫ్యాక్టరీ గొడౌన్‌లో మంగళవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.. ఆ గొడౌన్‌లో పెద్ద ఎత్తున కెమికల్ నిల్వ ఉన్నట్టు సమాచారం. ఆ ఫ్యాక్టరీ చుట్టూ జనావాసాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

8

రూ.3400.77 కోట్లు.. 1368 పనులు

రాజమహేంద్రవరం, జూన్ 10 (ఆంధ్ర జ్యోతి) : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన పనుల ప్రారంభం, చేయబోయే పనులకు శంకుస్థాపనలో బుధ వారం జిల్లా వ్యాప్తంగా వేడుకగా జరగను న్నాయి.ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్టు కలె క్టర్ పి.ప్రశాంతి తెలిపారు.జిల్లాలో ఎంఈఎం ఎస్ఐడీసీఎంసీ ద్వారా రూ.11 కోట్లతో 1 పని, డ్వామా ద్వారా రూ.157.41 కోట్లతో 982 పనులు, ఆర్ఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్‌తో రూ.18.47 కోట్లతో 17 పనులు, పంచాయతీరాజ్ రూ. 34.23 కోట్లతో 100 పనులు, ఆర్అండ్‌బీ రూ.12.5 కోట్లతో 8 పనులు, ఆర్‌డబ్ల్యుఎస్ 3వేల 56 కోట్ల 90 లక్షలతో 15 పనులు, ఏపీఈపీడీసీఎల్ రూ. 103.7 కోట్లతో 141 పనులు,రుడా ఆధ్వర్యంలో 3 కోట్ల 30 లక్షలతో 7 పనులు, 15వ ఫైనాన్స్ నిధుల రూ.17.79 కోట్లతో 57 పనులు, సోషల్ వెల్ఫేర్ రూ.3.79 కోట్లతో 22 పనులు, ఆర్ ఎంసీ జనరల్ ఫండ్స్ రూ.12.31 కోట్లతో 108 పనులు చేపట్టనున్నారు. వీటిలో కొన్ని ప్రారం భోత్సవాలు,శంకుస్థాపనలు ఉన్నాయి.జిల్లాలో కొత్తగా ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లు 2599 మందికి రూ. కోటి 39లక్షల 6వేల లబ్ధి చేకూరనుంది.

'గంగానమ్మ ఆశీస్సులు 'కూటమి'పై ఉండాలి'



పోతవరం గంగానమ్మ ఆలయం వద్ద కార్యకర్తలతో సువర్ణరాజు

నల్లజర్ల, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభు త్వంపై పోతవరం గంగానమ్మ ఆశీస్సులు ఉండాలని గోపాలపురం నియోజకవర్గ జన సేన పార్టీ కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. పోతవరంలో జరుగు తున్న జాతర మహోత్సవాలకు మం గళవారం ఆయన తన పార్టీ కార్యక ర్తలతో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం పాలన అందిస్తుందన్నారు. రా జధాని అమరావతిపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నట్టు చెప్పారు. మాజీ సర్పంచ్ పసు మర్తి రతీష్, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు చోడసాని బాపిరాజు, గాజుల గణేశ్, కరారి సాయితేజ, జీ.వరుణ్ కుమార్, కొత్తపల్లి హరి బాబు, తలంశెట్టి దుర్గాప్రసాద్, ఉన్నమట్ల సత్యకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి మాయం



మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని

కొవ్వూరు, జూన్10(ఆంధ్రజ్యోతి): యోగాతో ఒత్తిడిని జయించవచ్చునని మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహి స్తున్న యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని మంగ ళవారం మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకు మార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం ప్రాంగణంలోని సంస్కృత కళాశా లలో నిర్వహించారు. యోగా శిక్షకులు పెను మత్స సరోజిని, యోగేంద్ర సదస్సులో పాల్గొన్న వారికి యోగాపై అవగాహన కల్పిం చారు. పీడీ కె. సౌజన్య, సచివాలయ సెక్రట రీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖండవల్లిలో నేడు సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవాలు

పెరవలి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఖండవ ల్లిలో సుమారు 68 లక్షల 50 వేలతో నిర్మిం చిన సిమెంట్ రోడ్లకు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ఈనెల 11వ తేదీన ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధు లలో భాగంగా వివిధ ప్రదేశాల్లో సిమెంటు రోడ్లు నిర్మించారు. దీనికి మంత్రితోపాటు రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్మన్ బూరు గుపల్లి శేషారావు, స్థానిక నాయకులు అధికా రులు హాజరుకానున్నారు. వివిధ గ్రామాలకు చెందిన కూమిఇ నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని మండల టీడీపీ నేత అతికాల రామకృష్ణమ్మ తెలిపారు.



ఖండవల్లిలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సిమెంట్ రోడ్డు

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేత



రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, పెండ్యాల అచ్చిబాబు

తాళ్లపూడి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అన్నివిధాలా అండగా ఉంటుందని, సబ్సిడీపై ఎన్నో రకాల పనిము ట్లు అందిస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెం కటేశ్వరరావు తెలిపారు. మలకపల్లి రైతులకు వ్యవసాయ పనిముట్లను లక్షలాది రూపా యల సబ్సిడీతో అందజేశారు. వ్యవసాయాధి కారిణి రుచిత మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై 21మంది రైతులకు రూ.12,99,505 వ్యవసాయ పనిముట్లు అందించిందని తెలి పారు. వాటిలో 8 పవర్ టిల్లర్లు, 8 రోటో వేటర్లు, నాలుగు కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్ ఒకటి, రూ. 7,84,00 సబ్సిడీతో ఒక డ్రోన్ ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు, ఎన్డీయే కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ట్రెజరీ కార్యాలయంలో ఫారం- 16 తీసుకోవాలి

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభు త్వ పింఛనుదారులు ట్రెజరీ కార్యాలయంలో ఫా రం-16 తీసుకోవాలని ఆ పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు ఎం.రామచంద్రరావు తెలిపారు. 2024-25 ఆర్థికసంవత్సరానికి సంబంధించి ట్రెజరీలో అందుబాటులో ఉన్నాయని, ట్యాక్స్ పడినవారు వారి పాన్‌కార్డు తీసుకునివెళ్లి అందజేయాలన్నారు.

కదం తొక్కిన మహిళా లోకం

- కొమ్మినేని, కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- జగన్, భారతి క్షమాపణ చెప్పాలని పలు నినాదాలు
- చీపుర్లు చూపుతూ నిరసన, సాక్షి ఛానల్, పత్రిక రద్దు చేయాలని ర్యాలీ



కొవ్వూరు విజయవిహార్ సెంటర్‌లో ర్యాలీగా వస్తున్న మహిళలు

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : అమరా వతి రాజధానిపై విషం కక్కిన సాక్షి పత్రిక, ఛానల్‌ను తక్షణం మూసివేయాలని డిమాండ్ చేస్తూ కొవ్వూరులో మహిళలు కదం తొక్కారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి అనన్య థియేటర్, బస్టాండ్ సెంటర్, జూనియర్ కళాశాల సెంటర్ మీదుగా విజయ విహార్ వరకు ప్లకార్డులు ధరించి, చీపుర్లు చేత పట్టి పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం విజయవిహార్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి జగన్ పత్రిక ప్రతు లను తగలబెట్టారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి మాట్లా డుతూ మహిళలు ఎక్కడ పూజింజబడతారో అక్కడ దేశం సుభిక్షింగా ఉంటుందన్నారు. అటువంటి సమాజంలో అమరావతి మహిళ లను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరి కాదన్నారు. తాడిమళ్ళ విజయవాణి, గారపాటి శ్రీదేవి, కె. నవ్య మాట్లాడుతూ జగన్ పత్రిక, చానల్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడు తూ రాష్ట్ర విభజన తరువాత రాజధానిలేని రా ష్ట్రానికి అమరావతి ప్రాంత ప్రజలు మేమున్నా మంటూ కులమతాలకు అతీతంగా ముందుకు వచ్చి భూములను అందించారన్నారు. అలాంటి ది 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరు వాత జగన్మోహనరెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగారన్నారు. ఇంతవరకు మహిళలకు క్షమాప ణ కూడా చెప్పకుండా జగన్మోహనరెడ్డి ఇంట్లో కూర్చుని 70 సంవత్సరాల కొమ్మినేని ఎలా అరె స్టు చేస్తారని ప్రశ్నించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంట మణి రామకృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకు మారి, సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, సూర్యదేవర రంజిత్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు, ఎంపీపీ కాకర్ల నారా యుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, వట్టికూటి వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి మురళీ కృష్ణ, గారపాటి శ్రీదేవి, తాడిమళ్ల విజయవాణి, కె. నవ్య, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలను కలిసిన శేషారావు



పారిశ్రామిక వేత్త విశ్వేశ్వరరావుతో మాట్లాడుతున్న శేషారావు

తణుకు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు మంగళవారం సా యంత్రం పారిశ్రామికవేత్తలు మల్లిన రామ చంద్రరావు, చిలుకూరి కాశీవిశ్వేరరావు, రిటైర్డు ఎండీవో ఆంజనేయులను మర్యాదపూర్వకం గా కలిశారు. ఇరువురి ఆశీస్సులు తీసుకొ న్నా రు. ఈ సందర్భంగా శేషారావుకు చిలుకూరి రామకృష్ణ పుష్పగుచ్ఛం అందించి అభినం దనలు తెలిపారు. కార్యక్రమంలో కరుటూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌ను కలిసిన ఆర్డీవో, తహశీల్దార్లు



జవహర్‌కు పూలమొక్కను అందజేస్తున్న ఆర్డీవో, తహశీల్దార్లు

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీమంత్రి కేఎస్ జవహర్‌ను మంగళవారం కొవ్వూరు ఆర్డీవో రాణీసుస్మిత, తహశీల్దార్ ఎం. దుర్గాప్రసాద్ మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. పూలమొక్కలు అందించి అభినందనలు తెలియజేశారు.

ఎస్సీ కమిషన్‌కు వచ్చే అర్జీలు తక్షణం పరిష్కరించాలి



అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ కమిషన్‌కు వచ్చే అర్జీలు తక్షణమే పరిష్కరిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ఆదేశించారు. మంగళవారం కొవ్వూరు డివి జన్ స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లా డుతూ డివిజన్ పరిధిలోని రోడ్డు సేఫ్టీ, గోదా వరి నదికి రాబోయే వరదలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాణీసుస్మిత, డీఎస్పీ జి. దేవకుమార్, తహశీల్దార్ ఎం.దుర్గాప్ర సాద్, సీఐలు కె. విజయ్‌బాబు, పి. విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో సీపీఐ మహాసభలు



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర నేత భాస్కరరావు, తదితరులు

నిడదవోలు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషిం చిన సీపీఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరా టంలో 4500 మంది బలిదానంతో లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సీపీఐది అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రేఖా భాస్కరరా వు అన్నారు. మంగళవారం పట్టణంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాలులో సీపీఐ మహాసభలను నిర్వహించారు. భాస్కర రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ సమైక్యతకు సమగ్రతతో పాటుగా కార్మిక, ఉద్యోగ, విద్యార్థి, యువజన రైతాంగ సమస్య లపై సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. అనంతరం జరిగిన సీపీఐ ఎన్నికలలో నియోజ కవర్గ కార్యదర్శిగా మాముదూరి నాగేంద్ర వర ప్రసాద్, కమిటి సభ్యులుగా కాకి అప్పలరాజు, గన్నాబత్తుల సత్యనారాయణ, క్రొవ్విడి నాగరా జు, కోసూరి శ్రీను, రామిశెట్టి సత్తిబాబు, రొంగ ల శ్రీను, బండారు రాంబాబు, తదితరులు ఎన్నికయ్యారు. సభలో జిల్లా సీపీఐ కార్యదర్శి తాటిపాక మధు, తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు సరైన విజ్ఞానం అందించాలి

నల్లజర్ల, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కిశోర బాలికలకు సరైన విజ్ఞానం అందించాలని ప్రకా శరావు పాలెం సర్పంచ్ జాన్‌విక్టర్ అన్నారు. మంగళవారం ప్రకాశరావుపాలెం, ఘంటావారి గూడెంలోని కిశోర బాలికలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాలిక తన శక్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా వారిని పురికొల్పి సమాజంలో జరుగుతున్న మోసాలు, దోపి డీలపై అవగాహన కల్పించాలన్నారు. అనంత రం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఘంటావారి గూడెం అంగన్‌వాడీ టీచర్ ఐ.రామలక్ష్మి, విజ యలక్ష్మి, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి టీచర్లకు సన్మానం

కొవ్వూరు, జూన్10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను మంగళ వారం ఏపీటీఎఫ్ నాయకులు సత్కరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కే సలీం ఆధ్వర్యంలో ఎస్. ఉషారాణి, రజియా, రేవతి, కామేశ్వరి, టి.రామలక్ష్మి, పి.పద్మావతిను సత్క రించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. దుర్గారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఎస్ఐ జగన్మోహన్‌కు వినతిపత్రం ఇస్తున్న కూటమి మహిళలు

నిడదవోలు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : అమరావతి ప్రాంత మహిళలపై అసభ్యకర మైన వాఖ్యలు చేసిన వారిపైనా వాటిని ప్రసారం చేసిన సాక్షి మీడియాపైనా చట్టప రంగా చర్యలు తీసుకోవాలని టీడీపీ, జనసేన, బీజేపీ మహిళా నాయకులు అన్నారు. మంగ ళవారం నిడదవోలులో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్ఐ జగన్మోహన్‌కు వినతిపత్రం అందజేసారు. సూర్యకాంతం, ప్రభావతి, సునీత, భూపతి ఆదినారాయణ, కొమ్మిన వెంకటేశ్వరరావు, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అఖండ గోదావరిమాతకు మహానీరాజనం



గోష్పాదక్షేత్రంలో నీరాజనం అందజేస్తున్న పండితులు

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అఖం డ గోదావరిమాతకు 237వ మాసోత్సవ మహానీరాజనాన్ని మంగళవారం అందజే శారు. గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో జ్యేష్ఠ పూర్ణి మను పురస్కరించుకుని ప్రదోషకాలంలో గోష్పాదక్షేత్రం ప్రధాన స్నానఘట్టంలో వేంచే సియున్న గోదావరిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ ఏడీఏగా శ్రీనివాసరావు

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు వ్యవసాయశాఖ ఏడీఏగా సీహెచ్ శ్రీనివాసరావు నియమితులయ్యారు. సాధా రణ బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు కొవ్వూరు ఏడీఏగా పనిచేసిన పి. చంద్రశేఖర్ బదిలీపై నిడదవోలు వెళ్లారు. ఆయన స్థా నంలో భీమవరం నుంచి ఈయన రాను న్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో జేఏవోగా పనిచేస్తున్న ఎంవీ పద్మావతి, జూని యర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి. శ్రీనివాస్ నిడదవోలు మున్సిపాల్టీకి బదిలీ అయ్యారు.

ఉండ్రాజవరంలో మలేరియా మాసోత్సవ ర్యాలీ

ఉండ్రాజవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరంలోని మలేరియా మాసోత్సవం సందర్భంగా మంగళవారం ప్రజలకు అవగా హన కల్పించారు. అనంతరం ఎస్సీ ఏరియా లో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వ హించారు. మలేరియా సూపర్‌వైజర్ కె. సత్యనారాయణ, వైద్యసిబ్బంది జి. శ్రీనివాస్, కె. మేరీమణి, టి. పూజశ్రీ, జి. భాగ్యలక్ష్మి, టి. సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీలో షార్ట్‌సర్క్యూట్

తాళ్లపూడి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అన్న దేవరపేట తరణి కెమికల్ ఇండస్ట్రీస్‌లో మం గళవారం రాత్రి అగ్నిప్రమాదం చోటు చేసు కుంది. దీనికి కరెంటు షార్ట్‌సర్క్యూట్ కారణ మని సమాచారం. ఫ్యాక్టరీ గోడౌన్‌లో బేరి యం క్లోరైడ్‌స్టాక్ ఉండటంతో జరిగిన అగ్నిప్ర మాదానికి మంటలు మరింత ఎక్కు వగా ఎగిసిపడ్డాయి. ప్రాణనష్టం ఏమీ జర గలేదని తెలిపారు. కొవ్వూరు ఫైర్ ఇంజన్లు మంటలు అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. చుట్టుపక్కల జనవాసాలు లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజలందరికీ ఉచిత వైద్యం : ఎమ్మెల్యే ముప్పిడి



యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, పెండ్యాల అచ్చిబాబు, తదితరులు

తాళ్లపూడి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రజ లందరికీ ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవర ణలో రూ. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూ నిట్‌ను ఎమ్మెల్యే ముప్పిడి, ఆంధ్రా సుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్చిబాబు మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విచ్చే సిన అతిథులకు సర్పంచ్ రాపాక రాజేశ్వరి, స్థానిక టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. హెల్త్ యూనిట్‌లోని పలు విభాగాలను సర్పం చ్ రాపాక రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు ప్రారంభించారు. హాస్పటల్ ఆవర ణలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఓ మొక్కను నాటా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనం తరం నాయకులు అందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరా య్యచౌదరి, కంఠమణి రామకృష్ణ, కొవ్వూరు సొసైటీ అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, మద్దిపాటి ప్రకాశరావు, మద్దుకూరి శ్రీనివాస రావు, టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమే శ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్లు డా.అన్న పూర్ణ, డా. సుచందన వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాలు



తాడిపర్రులో ఆరోగ్యసూత్ర పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

ఉండ్రాజవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గల అంగన్ వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ పెరవలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర్ బాలికలకు, తలిదండ్రులకు మంగళవారం అవగాహన సమావేశాలు ని ర్వహించారు. బాల్యవివాహాలు వల్ల అనర్థాలు, పోషకాహారం గురించి ఐసీడీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆరోగ్య సూత్రాలతో కూడిన పుస్తకాలను పంపిణీ చేసారు. ఉండ్రాజ వరం, తాడిపర్రు,మోర్త, పాలంగి, తదితర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కార్యక్ర మాల్లో ఐసీడీఎస్ సూజర్‌వైజర్లు, గ్రామపంచా యతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం



చెక్కును అందిస్తున్న శ్రీనివాసరావు

నల్లజర్ల, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అనం తపల్లికి చెందిన సింగవరపు లోక్ నందన్ కుటుంబ సభ్యులను వైద్యఖర్చుల నిమిత్తం పార్డు ఇండియా స్వచ్ఛంద సంస్థ లక్షా 80 వేల ఆర్థిక సహాయం చేసినట్టు పార్డు ఇండియా జాతీయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించి నమూనా చెక్కును లోక్‌నందన్ కుటుంబ సభ్యులకు అందించారు. లోక్‌నందన్ బ్లడ్ క్యా న్సర్‌తో బాధపడుతూ విశాఖపట్నం సమీపం లోని అగనంపూడి హోమిబాబా క్యాన్సర్ రీసెర్చ్ హస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కార్యక్ర మంలో నరవ అనంతం, అంబటి గురుమూర్తి, చీమకుర్తి కృష్ణప్రసాద్, కోశాధికారి జీవీవీ ప్రసా ద్, కెల్లా రాజు,కాసాని బాటయ్య, వెంకటరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందంజ

పెరవలి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలు అమలు చేయడంలో లయన్స్ క్లబ్ ముందుందని లయన్స్ గవర్నర్ వేణు బాబు తెలిపారు. ఆయన తన పర్యటనలో భా గంగా మంగళవారం పెరవలి మండల కేంద్రం లోని లయన్స్ క్లబ్‌ను సందర్శించారు. ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ ప్రముఖులు మాదిరెడ్డి బాబూజీరావు, ఇతర సభ్యులు ఆర్థిక సహాయం తో కొనుగోలు చేసిన కుర్చీలను అన్నవరప్పాడు, మల్లేశ్వరం, పెరవలిలో అంగన్‌వాడీ కేంద్రాలకు బహూకరించారు. జీఎస్టీ కోఆర్డినేటర్ వంక రాజకుమారి, బాబూజీరావు, మద్దుకూరి శ్రీహ రి, వైట్ల రామారావు, కోలా సీతయ్యనాయుడు, బూరుగుపల్లి రాజు, సలాది భాస్కరరావు ఏడిద సత్యనారాయణ, శిరిగినీడి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామా సొసైటీలో లాకర్ ప్రారంభం



లాకర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళ వారం కొవ్వూరు శ్రీరామా ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘంలో ఆప్కాబ్ నుంచి నూతనంగా వచ్చిన లాకర్లను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేయా లని, సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంట మణి రామకృష్ణారావు, మున్సిపల్ ఛైర్పర్సన్ బావన రత్నకుమారి, దాయన రామకృష్ణ, సూర పనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, గెల్లా సురేష్, సుంకర సత్తిబాబు, సొసైటీ కార్యదర్శి బి. రాధా కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

ఉండ్రాజవరం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పా లంగిలో నందమూరి అభిమానులు పద్మభూష ణ్ బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను మంగళ వారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఈడ్పు గంటి ఉదయకుమార్ (భాను), నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు. అలాగే మోర్త,ఉండ్రాజవరం, తాడిపర్రు, వేలివెన్ను, సూర్యారావుపాలెం, కాల్ధరి తదితర గ్రామాల్లో బాలకృష్ణ అభిమానులు పుట్టినరోజు సంద ర్భంగా కేక్‌లు కట్ చేశారు.

నల్లజర్ల: హీరో నందమూరి బాలకృష్ణ (ఎన్ బీకే) పుట్టినరోజు వేడుకలు ఘంటావారి గూ డెంలో మంగళవారం రాత్రి టీడీపీ మండలా ధ్యక్షుడు తాతిన సత్యనారాయణ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభి మానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనం తరం పలువురు మాట్లాడారు. జిల్లా టీడీపీ నేతలు కూచిపూడి ఉదయ భాస్కరరావు, నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, సింహా, ఘంటా సతీష్, నాగేశ్వరరావు, నాదేళ్ల శివకుమార్, జిల్లా నం దమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యదర్శి చేరుకూరి రామకృష్ణ (కోటి) పాల్గొన్నారు.

'దేవరపల్లిలో అభివృద్ధి పనులు'

దేవరపల్లి, జూన్10 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అధికారం చేపట్టాక సంవత్సరం లోపే దేవరపల్లి గ్రామానికి రూ.5 కోట్ల 30 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, గ్రామ అధ్యక్షులు గద్దే సుబ్రహ్మణ్యం, నాయకులు ఉప్పులూరి రాంబా బు పేర్కొన్నారు. దేవరపల్లిలో మంగళవారం సాయంత్రం వెంకటేశ్వరస్వామి ఆలయ సమీ పంలో గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటికి రూ.10 లక్షలతో బాష్యం స్కూల్ సమీపంలో బోరు ఏ ర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే యా దవోలు వాగు పైన డ్రైన్ నిర్మాణానికి రూ.కోటి 30లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాట్రు భీమరాజు, ఓరుగంటి లక్ష్మీపతిరాజు, యాగంటి వెంకటేశ్వరరావు, కొండపల్లి దొరయ్య, బళ్లా సూర్యచక్రం, నందిగం బులిరాజు, తంగెళ్ల మునేశ్వరరావు, కరుటూరి బాలాజీ, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, పసుపులేటి శివనాగప్రసాద్, దాసరి శేషారావు పాల్గొన్నారు.

ఘనంగా జాన్‌పీటర్ పుట్టినరోజు వేడుకలు



వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ కేఎస్ జవహర్

దేవరపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నిర్మల గిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిం చటం పూర్వజన్మశుకృతమని రాష్ట్ర ఎస్సీ కమి షన్ చైర్మన్ కేఎస్ జవహర్ పేర్కొన్నారు. మండలంలోని గౌరీపట్నం నిర్మలగిరి మేరీమా త పుణ్యక్షేత్ర డైరెక్టర్ జాన్‌పీటర్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి పుణ్యక్షేత్ర ఆవ రణలో ఘనంగా జరిగాయి. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, పలువురు పీఠాధిపతులు ఉన్నారు. ఈ సందర్భంగా కేఎస్ జవహర్ మా ట్లాడుతూ నిర్మలగిరి పుణ్యక్షేత్రం దినదినాభి వృద్ధిలో జాన్‌పీటర్ కృషి ఎంతో ఉందని కొని యాడారు. నిర్మలగిరి పుణ్యక్షేత్ర నిత్యాన్నదాన కాంట్రాక్టర్ కళ్లే నాగేశ్వరరావు, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు కొయ్యలమూడి చినబాబు, పీఠాధిపతులు ఆరోణు, ఏలూరు నేత్రాలయ ఫాదర్లు, గౌరీపట్నం పుణ్యక్షేత్ర ఫాదర్లు, ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

రోగులకు అన్నసమారాధన



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

నిడదవోలు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : వాసవీ క్లబ్ సమాజ సేవా కార్యక్రమాలకు పె ద్దపీట వేస్తుందని క్లబ్ అధ్యక్షుడు ఉప్పల స తీష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సత్యసాయి నిత్యాన్న సేవా పథకం ద్వారా వాసవీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని రోగులకు, వారి సహాయకు లకు అన్నసమారాధన నిర్వహించారు. కా ర్యక్రమంలో కార్యదర్శి పేరూరి నాగరాజు, కోశాధికారి కేదారిశెట్టి సత్యనారాణ, కొనిజేటి సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

పెరవలి, జూన్10(ఆంధ్రజ్యోతి): ఖండవల్లి సెక్టార్ పరిధిలోని ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టల వేమవరం పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగ ళవారం బాల్య వివాహాలు చేస్తే కలిగే దుష్ప్ర భాల గురించి అవగాహన కల్పించారు. ఖండ వల్లి సెక్టార్‌సూపర్‌వైజర్ సరోజిని ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కిషోర బాలికలు సం పూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఐసీడీఎస్ , వైద్యఆరోగ్యశాఖ, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.